తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Published From: Medchal-Malkajgiri | సంపుటి: 5 సంచిక: 88 పేజీలు : 08 | శనివారం 21-3- 2026 వెల: 3 రూ/.

## ఆన్‌లైన్ జూదానికి చెక్

### - 300 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం వేటు



**న్యూఢిల్లీ** ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం తన ఉక్కుపాదాన్ని కొనసాగిస్తోంది. దేశవ్యాప్తంగా అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న మరో 300 గ్యాంబ్లింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లను తాజాగా బ్లాక్ చేసింది. దీంతో ఇప్పటివరకు బ్లాక్ చేసిన వాటి సంఖ్య 8,400కు చేరిందని ప్రభుత్వ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. బ్లాక్ చేసిన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లు, రౌలెట్, స్లాట్స్ వంటివి అందించే ఆన్‌లైన్ క్యాసినోలు, బెట్టింగ్

2లో..

# రూ. 3,24,234 కోట్లతో

# రాష్ట్ర బడ్జెట్



- రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు
- మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు
- ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు
- 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా
- జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు
- విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు
- వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు
- విద్యా శాఖకు రూ.26,674 కోట్లు
- వైద్య శాఖకు రూ.13,679 కోట్లు
- కార్మిక శాఖకు రూ.998 కోట్లు
- మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు
- ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు,
- ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు
- బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు
- మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు
- ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు
- యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు
- మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు,
  చేయూత పథకం.. రూ.14,861 కోట్లు,
- రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు
- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,: తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. రూ. 3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తరిగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించ దమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ. 3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ. 2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ. 47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ. 4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ. 50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన - ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు

2లో..

## ఇన్ ఫ్లుయెన్సర్ చేసిన రీల్‌కు ప్రధాని మోదీ రిప్లయ్

### - చక్కెర వాడకాన్ని తగ్గించుకోవాలని సూచన



**న్యూఢిల్లీ** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఓ సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ చేసిన సరదా విజ్ఞప్తికి స్పందించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, చక్కెర వాడకాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ యువరాజ్ దువా పోస్ట్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ రీల్‌ను ప్రధాని తన స్టోరీలో పంచుకున్నారు. వివరాల్లోకి వెళితే, యువరాజ్ దువా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ సరదా రీల్ చేశారు. తన తండ్రి ఎక్కువగా స్వీట్లు తింటున్నారని, ఆయనకు ఎంత చెప్పినా వినడం లేదని, కానీ ప్రధాని మోదీ మాటలకు ఆయన ఎంతో విలువిస్తారని పేర్కొన్నారు. "మోదీజీ, ఒక చిన్న విన్నపం. మీరు తదుపరి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చక్కెర వాడకం గురించి మాట్లాడితే, మా నాన్న స్వీట్లు తినడం తగ్గించవచ్చు. మేం చెబితే మాత్రం జిలేబీలు తినడం మానడం లేదు" అని దువా ఆ వీడియోలో హాస్యభరితంగా కోరారు. ఈ రీల్‌కు ప్రధాని మోదీ స్పందించారు. దువా రీల్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ, "నేను ఆయన తండ్రినే కాదు, ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. చక్కెర వాడకాన్ని తగ్గించుకోండి, ఆరోగ్యంగా ఉండండి, సంతోషంగా జీవించండి!" అని సందేశం రాశారు. దీనితో పాటు, అధిక చక్కెర

2లో..

## భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

### - మూడు దశల్లో దేవస్తానం అభివృద్ధి పనులు - మాస్టర్ ప్లాన్‌పై చర్చించిన మంత్రులు

**హైదరాబాద్,:** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి అన్నారు. భద్రాద్రిని ఒక అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి

2లో..



## కొత్త విద్యా విధానంలో టెన్త్ పరీక్షలు ఉండవు

### - రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర విద్యావ్యవస్థలో తీసుకురాబోతున్న విప్లవాత్మక మార్పుల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త విద్యా విధానంలో టెన్త్ పరీక్షలు ఉండవని ప్రకటించారు. విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో మార్చి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేస్తామన్నారు. ఇటీవల ప్రభుత్వం నియమించిన కమిటీ నూతన విద్యావిధానంపై నివేదిక ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించిన ముఖ్యమైన మార్పు వన్ బోర్డ్ ఫర్ ఆల్ క్లాసెస్ . అంటే ప్రస్తుతం ఉన్న వేర్వేరు బోర్డులను కలిపి ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, విద్యా విధానాన్ని సరళీకృతం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. జాతీయ విద్యా విధానం ప్రకారం భవిష్యత్తులో టెన్త్ బోర్డు పరీక్షల ప్రాముఖ్యతను తగ్గించి, విద్యార్థులపై ఒత్తిడి లేకుండా సెమిస్టర్ పద్ధతి ,ఇతర మూల్యాంకన పద్ధతులను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి దీటుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని గతంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన విద్యా

2లో..

### అప్పు తిరిగివ్వాలని అడగడం

## ఆత్మహత్యకు ప్రేరేపణ కాదు

### - సుప్రీంకోర్టు కీలక తీర్పు



**న్యూఢిల్లీ** అప్పు తిరిగి చెల్లించాలని అడగడం లేదా ఒత్తిడి చేయడం ఆత్మహత్యకు ప్రేరేపించడం కిందకు రాదని సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. కేవలం రుణం తిరిగివ్వాలని డిమాండ్ చేయడాన్ని నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తిపై నమోదైన ఆత్మహత్య ప్రేరేపణ కేసును కొట్టివేసింది. ఈ కేసులో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను

2లో..

## అంకెల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమీలేదు

### - తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన హరీశ్ రావు



**హైదరాబాద్** బడ్జెట్‌పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారని విమర్శించారు. అన్ని రంగాలకు మొండిచేయి చూపారని అన్నారు. ఈ బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది గుండుసున్నా అని ఎద్దేవా చేశారు. అంకెల గారడీ, మాటల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమీ లేదని అన్నారు.

2లో..

### భ్రష్టు పట్టించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం

## హ్యాట్రిక్ కొట్టింది

- అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలు తప్ప ఏమీ లేదన్న బండి
- విద్యకు 16 శాతం నిధులు కావాలంటే 8 శాతమే కేటాయించారు
- రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తోంది



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడో బడ్జెట్ ప్రవేశపెట్టడాన్ని ఉద్దేశించి ఆయన అన్నారు. తెలంగాణ బడ్జెట్‌పై ఆయన స్పందించారు. అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలు తప్ప ఏమీలేదని అన్నారు. ఆదాయాన్ని రాకుండా చేసి, అప్పులకోసం అర్రులు చాచే బడ్జెట్‌గా కనిపిస్తోందని విమర్శించారు. రైతు భరోసా డబ్బులు రెండు విడతలుగా ఎగ్గొట్టినట్లే అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇప్పటికీ

2లో..

## అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

### డిజాస్టర్ మేనేజిమెంట్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్ :**అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్నిఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా

2లో..

అక్షరగళం
శనివారం, మార్చి 21, 2026

# భూ వివాదంలో మహిళపై దాడి

**చంద్రగిరి** చంద్రగిరి (మం) కొటాల గ్రామంలో భూ వివాదం ఘర్షణకు దారి తీసింది. విశ్వేశ్వరి అనే మహిళపై నాగరాజ నాయుడు దాడి చేసాడు. సర్వే నెంబర్ 445/1లోని 38 సెంట్ల స్థలంపై గొడవ చెలరేగింది. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా బేఖాతరు చేస్తూ నాగరాజ నాయుడు దౌర్జన్యం చేస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. పోలీసుల సమక్షంలోనే బాధితురాలిని నాగరాజు నాయుడు విచక్షణా రహితంగా చితక్కొట్టాడు. తన భూమిని కబ్జా చేస్తున్నాడని బాధితురాలు విశ్వేశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించింది.

# ఎల్లంపల్లిలో ఏనుగుల హల్ చల్

**తిరుపతి** చంద్రగిరి మండలం ఎల్లంపల్లెలో ఏనుగుల మంద కలకలం రేపుతోంది. గత వారం రోజులుగా గ్రామంలోనే గజరాజులు తిష్ట వేసాయి. రాత్రి వేళల్లో పంట పొలాలపై విరుచుకుపడుతున్నారు. ఏనుగుల దాడిలో పంటలు దెబ్బతిన్నాయి. ఏనుగుల నుంచి తప్పించుకునే క్రమంలో పశువుల కాపరి ముత్తు రామయ్యకు గాయాలు అయ్యాయి. గజరాజుల సంచారంతో ఎల్లంపల్లె గ్రామస్తులు భయాందోళనలో వున్నారు. ఏనుగులను అడవిలోకి మళ్లించేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారుల హెచ్చరించారు.

# వాటర్ ట్యాంక్ ఎక్కిన యువతి

**– కాపాడిన మహిళా ఎస్సై**

కామారెడ్డి జిల్లా బూర్గులో ఇంటర్ విద్యార్థిని ఫోన్ ఎక్కువగా చూస్తుందని తల్లిదండ్రులు మందలించారు. దీంతో ఆత్మహత్య చేసుకుంటానని వాటర్ ట్యాంక్ ఎక్కింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా ఆమె కిందికి దిగలేదు. సమాచారం అందుకున్న మహిళా సబ్ కలెక్టర్ కిరణ్మయి అక్కడికి చేరుకుని, బాలికతో మాట్లాడుతూ ఆమెతో పాటు ట్యాంక్ పైకి ఎక్కారు. తల్లిదండ్రులు ఏమీ అనకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చి, ఆమెను సురక్షితంగా కిందికి తీసుకొచ్చారు.

## ఆ గ్రామంలో డీజే, ప్రీ వెడ్డింగ్ షూట్ నిషేధం

**అసిఫాబాద్** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో డీజే, ప్రీ వెడ్డింగ్ షూట్ నిషేధించారు. పెళ్లిళ్లు, పేరంటాలకు డీజేలు నిషేధమని, హల్దీ వేడుక, ప్రీ వెడ్డింగ్ షూట్ వేడుకలను నిషేధిస్తున్నట్లు రెబ్బన మండలం ఖైరిగూడ గ్రామస్తులు ప్రతిజ్ఞ చేసారు. శ్రీరామనవమి అనంతరం గ్రామంలో మద్యపానం, గుడుంబా నిషేధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు. నిబంధనలు అతిక్రమించిన వారికి రూ.50,000 జరిమానా విధించబడుతుందని గ్రామస్తులు తీర్మానించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**– ఆటోను ఢీకొట్టిన కారు, ఒకరు మృతి**



మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం పురుషోత్తమాయిగూడెం శివారులో ఈరోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.మా నిజం న్యూస్ తెలుసుకున్న వివరాల ప్రకారం, కురవి వైపు వెళ్తున్న ఆటోలో పిట్టల శ్రీనివాస్, పద్మ, గాలి అరుణ, కీర్తి, శేఖర్, రామసాని వెంకన్నతో పాటు డ్రైవర్ రవీందర్ ప్రయాణిస్తున్నారు. ఈ సమయంలో ఎదురుగా వచ్చిన కారు అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న వారంతా గాయపడగా, రామసాని వెంకన్న తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ రామసాని వెంకన్న (55) మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మిగతా గాయపడిన వారికి చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ప్రమాదానికి అధిక వేగమే కారణమై ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా వసంత నవరాత్రులు

**– కనకాంబరాలు, గులాబీలతో జగన్మాతకు ప్రత్యేక పుష్పార్చన**



**విజయవాడ,** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర వసంత నవరాత్రు ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం పూజా మండపంలో జగన్మాతకు విశేష పుష్పార్చన నిర్వహించారు.నేత్రపర్వంగా పుష్పార్చన:శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారిని కనకాంబరములు మరియు గులాబీ పూలతో అత్యంత సుందరంగా అలంకరించి అర్చించారు. రంగురంగుల పుష్పాల సుగంధాల మధ్య జరిగిన ఈ పుష్పార్చన సేవను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తన్మయత్వం చెందారు.ఈ విశేష పూజా కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఎయా దంపతులు అమ్మవారికి పుష్పాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.పాలనాపరమైన బాధ్యతలు:ఇదే రోజున డా. జి. లక్ష్మీశ విజయవాడ నగర పాలక సంస్థ (ఎఓఅ) ప్రత్యేక అధికారిగా కూడా బాధ్యతలు స్వీకరించారు. ఒక పక్క నూతన బాధ్యతలు చేపట్టడం, మరోపక్క అమ్మవారి సేవలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తృ మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

గ్యారెంటీల అమలుకు అవసర మైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు.

రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లక్ష్మీ పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్-2.. రూ.600 కోట్లు, మహాలక్ష్మీ గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు, మహాలక్ష్మీ పథకం.. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటయిస్తున్నట్లు భట్టి ప్రకటించారు.

## ఇన్ ఫ్లుయెన్సర్ చేసిన రీల్‌కు ప్రధాని మోదీ రిప్లయ్

వినియోగం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, ఊబకాయం ముప్పు గురించి వివరిస్తూ ఓ గ్రాఫిక్‌ను కూడా పంచుకున్నారు. ఫిట్‌గా ఉండేందుకు యోగా చేయాలని సూచించారు. యువతకు సంబంధించిన అంశాలపై ఢిల్లీ కేంద్రంగా యువరాజ్ దువా చేసే కంటెంట్ సోషల్ మీడియాలో బాగా ప్రాచుర్యం పొందింది. తాజాగా ప్రధాని మోదీ ఆయన విజ్ఞప్తికి స్పందించిన తీరు, ఆరోగ్య సందేశం ఇవ్వడంపై నెటిజన్ల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## అప్పు తిరిగివ్వాలని అడగడం ఆత్మహత్యకు ప్రేరేపణ కాదు

తోసిపుచ్చుతూ జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పు ఇచ్చింది. గుజరాత్‌లోని మోర్బీ జిల్లాలో ఒక వ్యక్తి ట్రాక్టర్ ట్రాలీ కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పలువురు అప్పుల వాళ్లు వేధిస్తున్నారని ఆరోపిస్తూ అతను రాసిన సూసైడ్ నోట్ పోలీసులకు లభించింది.

ఆ నోట్‌లో తొమ్మిది మంది రుణదాతల పేర్లను పేర్కొన్నాడు. వారిలో ఒకరైన ధీరూభాయ్ నంజీభాయ్ పటేల్ లోత్వాలాపై పోలీసులు ఐపీసీ సెక్షన్ 306 (ఆత్మహత్యకు ప్రేరేపణ), 506(2) (నేరపూరిత బెదిరింపు) కింద కేసు నమోదు చేశారు. మృతుడికి ఆరు నెలల వ్యవధిలో నిందితుడు సుమారు 40 సార్లు ఫోన్ చేసినట్లు కాల్ రికార్డులను ప్రాసిక్యూషన్ ఆధారాలుగా చూపింది. తనపై కేసును కొట్టివేయాలని ధీరూభాయ్ మొదట గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ ఊరట లభించలేదు.

దీంతో ఆయన సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. ఈ కేసును విచారించిన సుప్రీం ధర్మాసనం, ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలు ఆత్మహత్య ప్రేరేపణను నిరూపించడానికి సరిపోవని అభిప్రాయపడింది. "సూసైడ్ నోట్‌లో తొమ్మిది మంది పేర్లు ఉన్నప్పటికీ, ఎవరి పాత్ర ఏమిటో స్పష్టంగా లేదు. బెదిరింపుల స్వభావం, అవి ఎప్పుడు, ఎక్కడ జరిగాయనే వివరాలు లేవు. అందరు రుణదాతలను ఒకే గాటన కట్టారు. ఇలాంటి సూసైడ్ నోట్ ఆధారంగా విచారణ జరపడం వృథా ప్రయాస అవుతుంది" అని ధర్మాసనం పేర్కొంది. అప్పు తిరిగివ్వమని రుణదాత ఫోన్ చేయడం చట్టబద్ధమైన చర్యేనని, కేవలం ఎక్కువసార్లు ఫోన్ చేసినంత మాత్రాన దానిని నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. మృతుడిపై శారీరక దాడి లేదా బలవంతం జరిగినట్లు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు గమనించింది. ఈ పరిస్థితుల్లో నిందితుడిపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ కొనసాగించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ధీరూభాయ్‌పై నమోదైన ఎఫ్ఐఆర్, తదుపరి చర్యలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

## అంతర్జాతీయ ప్రమాణాలతో

# విపత్తుల శిక్షణా కేంద్రం

అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం. విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి కచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్, సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ , అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త విద్యా విధానంలో టెన్త్ పరీక్షలు ఉండవు

రంగాన్ని ప్రక్షాళన చేస్తామని, ఇందుకోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇక్కడ కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ ఒకే చోట నాణ్యమైన విద్య, వసతి కల్పిస్తామని చెబుతూ వస్తున్నారు. కేవలం డిగ్రీలు పట్టా పుచ్చుకోవడం కాకుండా, విద్యార్థులకు చేతినిండా పని దొరికేలా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించి, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తామని చెప్పారు. దీనివల్ల చదువు పూర్తికాగానే యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, నిరుద్యోగ సమస్యను రూపుమాపవచ్చని ధీమా వ్యక్తం చేశారు. టాటా లాంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో ఐటీఐలను కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారం విషయంలో ప్రభుత్వం రాజీ పడబోదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని, తద్వారా స్థానికంగా పర్యవేక్షణ మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం చేసిన పరీక్షల రద్దు అంశంపై ప్రభుత్వం త్వరలో క్లారిటీ ఇవ్వనుంది.

## భ్రష్టు పట్టించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టింది

అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యా శాఖ కమిషన్ ప్రతిపాదిస్తే కేవలం 8 శాతమే కేటాయించారని అన్నారు. ఆరోగ్యశ్రీ బడ్జెట్‌కు కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని చురక అంటించారు. దేవాదాయ శాఖకు గత బడ్జెట్‌లో రూ.190 కోట్లు కేటాయిస్తే, ఈసారి ఆ ప్రస్తావన లేదని అన్నారు. పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కేటాయింపులు తూతూమంత్రంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. 56 శాతం బీసీ జనాభాకు నాలుగు శాతం కేటాయింపులు విడ్డూరమని బండి సంజయ్ అన్నారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని, ఇష్టారాజ్యంగా అప్పులు చేసేందుకు సిద్ధపడ్డట్లుగా ఈ బడ్జెట్ కనిపిస్తోందని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని బయటకు తీసుకువచ్చి విచారణ చేపడతామని అన్నారు.

## అంకెల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమీలేదు

బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పరిస్థితి బాగా ఉందని చెబుతున్నారని, మరోవైపు మూడేళ్లు కాకుండానే మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో స్కాంలు తప్ప స్కీములు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో అవినీతి జరిగిందని స్వయంగా మంత్రి కుమార్తె ఆరోపణలు చేశారని గుర్తుచేశారు.బడ్జెట్‌ను చూస్తుంటే ఇదో బోగస్ బడ్జెట్ అని అర్థమవుతోందని హరీశ్ రావు విమర్శించారు. గతంలో నిధులు కూడా ఖర్చు చేయని పథకాలకు మళ్లీ నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు. పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఈ ప్రభుత్వానికి టెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదని అన్నారు. ఇది కాంగ్రెస్ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వెనుక పిరాయింపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకుని భట్టి విక్రమార్క రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పడిపోయిందని అన్నారు. క్యూర్, రేర్, ప్యూర్ పేరుతో హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని మండిపడ్డారు. కూల్చడాల మీద ఉన్న ప్రేమ నిర్మించడంపై లేదని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

ఉందని వెల్లడించారు. భద్రాచలం ఆలయ రూపురేఖలను మార్చేలా రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా మూడు దశల్లో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపైముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత మాస్టర్ ప్లాన్‌కు తుదిరూపునివ్వాలని సమావేశంలో నిర్ణయించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేనాటికి భద్రాచలంలో పుష్కర ఘాట్‌తో పాటు మొదటి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక హబ్‌గా మారుస్తామన్నారు. భద్రాచలం సమీపంలోని రామవరంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గోదావరి పుష్కరాలలో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన కొరివి వీరభద్రస్వామి దేవాలయం, మల్లూరు లోని నరసింహాస్వామి దేవాలయాలను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్,ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ జూదానికి చెక్

ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి. వీటితో పాటు సట్టా/మట్కా నెట్‌వర్క్‌లు, నిజమైన డబ్బుతో ఆడే కార్డ్ గేమ్ యాప్‌లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. గతేడాది ఆగస్టులో పార్లమెంట్ ఆమోదించిన 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025' కింద ఈ చర్యలు తీసుకుంటున్నారు. 2025 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త చట్టం తర్వాతే సుమారు 4,900 వెబ్‌సైట్లను బ్లాక్ చేయడం గమనార్హం. ఈ చట్టం ప్రకారం పోకర్, రమ్మీ, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి నిజమైన డబ్బుతో కూడిన గేమ్‌లను అందిస్తే మూడేళ్ల వరకు జైలు శిక్ష, భారీ జరిమానాలు విధిస్తారు. ఈ పరిశ్రమను నియంత్రించేందుకు 'ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా'ను కూడా ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడం, యువత వ్యసనాలకు బానిసలు కావడం, కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలకు పాల్పడటం వంటి ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన చర్యలు చేపట్టింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కూడా 'గేమింగ్ డిజార్డర్'ను ఒక ఆరోగ్య సమస్యగా గుర్తించింది. అయితే, ఈ చట్టం అన్ని ఆన్‌లైన్ గేమ్‌లను వ్యతిరేకించడం లేదు. ఈ-స్పోర్ట్స్, సురక్షితమైన సోషల్, ఎడ్యుకేషనల్ గేమ్‌లను ప్రోత్సహిస్తోంది. లాభాల ఆశ చూపి వినియోగదారులను దోపిడీ చేసే బెట్టింగ్, గ్యాంబ్లింగ్ గేమ్‌లకు, నైపుణ్యాన్ని పెంచే గేమ్‌లకు మధ్య స్పష్టమైన తేడాను ఈ చట్టం చూపిస్తోంది.

## చిన్నారి అభిమానులకు విరోష్ విందు

**హైదరాబాద్:** విజయ్ దేవరకొండ- రష్మికలు తనను పెళ్లికి ఆహ్వానించలేదంటూ ఓ చిన్నారి చేసిన రీల్ ఇటీవల వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియో 'విరోష్' జోడీ దృష్టికి వెళ్లింది. బుజ్జి అభిమాని ముద్దుముద్దు మాటలకు ఫిదా అయిన విజయ్.. 'నీకు ఏం ఇష్టమో చెప్పు. మనం కలిసి ఇంట్లోనే తిందాం' అంటూ అప్పుడే రిప్లై ఇచ్చారు. తమ ఇంటికి విందుకు కూడా ఆహ్వానించారు. అలా ఇప్పుడు ఆ పాప విరోష్‌ను కలుసుకుంది. ఆమెకు వారు ప్రత్యేక విందు ఇచ్చారు. చిన్నారితో కలిసి ఓ రీల్ కూడా చేశారు. ఇప్పుడది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## అతి వేగంతో డివైడర్‌ను ఢీకొన్న బైక్

**– ముగ్గురు యువకుల దుర్మరణం**

**అన్నమయ్య :** అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రాణాలకు ప్రమాదం అని చెబుతున్నా వాహనదారులు పెడచెవిన పెడుతున్నారు.

అన్నమయ్య జిల్లాలో కురుబల కోట మండల పరిధిలో గురువారం రాత్రి జరిగిన ఒక రోడ్డు ప్రమాదం మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. కురుబల కోట మండలం సర్కారుతోపు సమీపంలో జరిగిన బైక్ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బి.కొత్తకోటకు చెందిన సురేంద్రతో పాటు మదనపల్లికి చెందిన మాధవ, మహేశ్ ముగ్గురు స్నేహితులు. గురువారం రాత్రి పని నిమిత్తం మదనపల్లికి వచ్చారు.

పని ముగించుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో, పట్టణ శివారులోని అమ్మచెరువుమిట్ట దాటిన తర్వాత జాతీయ రహదారిపై బైక్ నియంత్రణ కోల్పోవడంతో డివైడర్‌ను బలంగా ఢీ కొట్టారు. దీంతో బైక్ పై ఉన్న ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బిసిలను మోసం చేసిన బడ్జెట్

**– ఇచ్చిన హామీ మేరకు దక్కని కేటాయింపులు**

**– బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**హైదరాబాద్,:** ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని.. వారిని మోసం చేసిందని,ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలకు కేటాయించాల్సిన రూ.20 వేల కోట్ల బడ్జెట్ ఎటు పోయిందని ప్రశ్నించారు. తులం బంగారం ఇస్తామని ఇవ్వకుండా చెవిలో పూలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చిందని మంత్రి ప్రకటించారని.. ఇప్పుడేమో కేసీఆర్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్దాలు చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బ్జడెట్‌లో కోతల విధించారని.. ఇంతలా కోతల విధించిన బ్జడెట్‌ను ఇప్పుడే చూస్తున్నానని విమర్శించారు. బీసీల ఆత్మగౌరవ భూములను లాగే ప్రయత్నాలు చేస్తున్నారని.. బీసీల చెవిలో పువ్వులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. త్వరలోనే బీసీల ఆగ్రహం చూస్తారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు.

తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం



# తెలంగాణ రౌండప్

శనివారం - 21 మార్చి 2026 - పేజీలు

## పదవ తరగతి స్పాట్ బకాయిలు చెల్లించండి

### - తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు రాముడు నాయక్..



కల్వకుర్తి, మార్చ్ 20(అక్షరగళం):గత సంవత్సరము 10వ తరగతి స్పాట్ బకాయిలను వెంటనే చెల్లించాలని శుక్రవారం జిల్లా పిఆర్టియు జిల్లా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు రాముడు నాయక్,గౌరవాధ్యక్షులు ఆమరసింహారెడ్డి,జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షులు శ్రీమతి పుష్పవతి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి పదవ తరగతి స్పాట్ రేట్లను ప్రభుత్వం పెంచలేదని , అదేవిధంగా స్పాట్ సెంటర్లలో ఉపాధ్యాయులకు కనీస వసతులు కల్పించాలని , జిల్లా అధికారులను కోరారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఇంటర్మీడియట్ స్పాట్ రేట్లను ప్రభుత్వం పెంచుతూ వస్తుంది , కానీ అదే పదవ తరగతి స్పాట్రేట్లను పెంచడం లేదు . మరియు దానికి సంబంధించిన వాటికి బకాయిలు పెట్టడం జరుగుతుంది . కావున తక్షణమే ప్రభుత్వం స్పాట్రేట్ను పెంచుతూ గత సంవత్సరం బకాయిలను విడుదల చేయాలి. వచ్చేనెల 1వ తేదీన ప్రారంభమయ్యే స్పాట్ కేంద్రాలకు స్పెషల్ అసిస్టెంట్లుగా నియమింపడే వా+ు ఉపాధ్యాయులకు దినసరి కూలీల కంటే తక్కువ రేట్లు ఉన్నాయని , అదేవిధంగా ఏకోపాధ్యాయ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను స్పెషల్ అసిస్టెంట్లుగా వేయరాదని , మరియు జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులను మాత్రమే స్పెషల్ అసిస్టెంట్లు గ తీసుకోవాలని వారు కోరారు... ఈ ప్రకటన జారీ చేసిన వారిలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్,జిల్లా ట్రెజరర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్






**వెల్దండ మార్చి 20 (అక్షర గళం)** వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదల సొంతింటి కల నెరవేరుతుందని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు వెల్దండ మండల కేంద్రానికి చెందిన గోరేటి నాగమ్మ మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ నిర్మాణ పనులను భూమి పూజ చేసి ముగ్గు పోసి ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నట్లు చెప్పారు అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు రాలేదని బాధ పడాల్సిన అవసరం లేదని త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను వార్డు నెంబర్ సభ్యులు ముదిగొండ కవిత రమేష్ శేఖర్ పురుషోత్తం చారి జంగిలి ఆనంద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల పుల్లయ్య జంగిలి శ్రీనివాసులు మట్ట భరత్ గౌడ్ కొండల్ గోరేటి భరత్ గోరేటి రాజు గోరేటి సంజీవ ఈదులపల్లి శ్రీనివాసులు జంగిలి ఆనంద్ వెంకటేష్ లింగం తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీలకు రంజాన్ కిట్ల పంపిణీ చేసిన సర్పంచ్

### మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్




వెల్దండ మార్చి 20 (అక్షర గళం) రంజాన్ పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మైనార్టీలకు అందిస్తున్న రంజాన్ కిట్లను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ అవరణలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ రంజాన్ కిట్ల మైనార్టీ నాయకులకు అందజేశారు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు గుద్దేటి కిష్టాల్ ముదిగొండ కవిత రమేష్ మారేపల్లి మంజుల శ్రీను, శేఖర్, వెంకటేష్, మల్లీశ్వరి రంగనాథం, నాయకులు కొయ్యల పుల్లయ్య, ఈదులపల్లి శీను, తుంగ శీను, మట్ట భరత్ గౌడ్, మైనార్టీ నాయకులు హమీద్ రషీద్, కలీం, మన్సూర్, ఖలీల్ ఎండి సమీర్ తదితర నాయకులు ఉన్నారు.

## దమ్మాయిగూడలో విస్తృతంగా పర్యటించిన

# ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి








**కీసర, మార్చి 20,(అక్షర గళం) :** ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి అధికారులకు సూచించారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధి పిఎస్ రావు నగర్, భవాని నగర్ కాలనీలలో డిప్యూటీ కమిషనర్ ఎన్.వసంత తో కలిసి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. శానిటైషన్ నిర్వహణ, టౌన్ ప్లానింగ్ పనులను పరిశీలించారు.ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా, స్వచ్ఛ ఆటోలకు మాత్రమే అప్పగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.కీసర సర్కిల్ పరిధిలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్.వసంత,అధికారులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనహృదయనేత ఈటెల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్మన్





**నాగారం, మార్చి 20,(అక్షర గళం) :**మల్కాజ్ గిరి ప్రజల మనస్సులో స్థానం పొందిన ప్రజా నాయకుడు... తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్రతో ముందుకు సాగిన పోరాట యోధుడు...పార్లమెంట్ సభ్యులు,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా శామీర్ పెట్ లోని వారి నివాసంలో నిర్వహించినటువంటి జన్మదిన వేడుకల్లో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి హాజరై ఎంపీ ఈటల రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,రవీందర్ రెడ్డి,మెరుగు శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకుడు జూపల్లి నరేష్,బీజేపీ యువ నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,చారి, రాజు,జలీల్,మహిళా అధ్యక్షురాలు జ్యోతి పాండే,భాస్కర్ కృష్ణ చారి,నాయకులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ఎస్సీలకే మండల అధ్యక్ష పదవి ఇవ్వాలి

### ముదిగొండ రమేష్ డిమాండ్



వెల్దండ మార్చి 20 (అక్షర గళం) కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని దళిత వర్గ (ఎస్సీ) నాయకులకే ఇవ్వాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా దళిత వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా,పార్టీ అభ్యున్నతిలో ఎంతో క్రియాశీల పాత్ర పోషించి అధికారంలోకి రావడానికి సామాన్య కార్యకర్తలుగా పటిష్టంగా పనిచేసిన నాయకులను గుర్తించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని కేటాయించాలని ఆయన కోరారు,ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిలో ఏ దళిత వర్గ నాయకులకు నాయకత్వ పదవుల్లో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించకుండా,గుర్తించకుండా కేవలం సేవకుల పాత్రకు,ఓటు బ్యాంక్ రాజకీయంగానే చూడడం ఆవేదన కలిగిస్తుందని ఆయన తెలిపారు.మండల అధ్యక్ష పదవి ఎస్సీ వర్గానికి కేటాయిస్తే,అది సామాజిక న్యాయం దిశగా ఒక కీలక నిర్ణయం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది పార్టీకి మరింత బలం చేకూర్చడమే కాకుండా, గ్రామీణ స్థాయిలో పార్టీ పట్టు పెరగడానికి కూడా దోహదపడుతుందని తెలిపారు.ఇకపోతే, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు స్పందించి ఎస్సీ వర్గాల అభిప్రాయాలకు అనుగుణంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దళిత వర్గానికి ఇప్పించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని ముదిగొండ రమేష్ కోరారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో

# విద్యా రంగానికి ప్రాధాన్యత



**అక్షర గళం, కూకట్ పల్లి :** ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం, డిప్లమా , ఐటీఐ విద్యార్థులకు ప్రతినెల రూ.2000 స్కాలర్షిప్ ప్రకటించడం వంటి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.26,674 కోట్లు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రముఖ విద్యాసంస్థ అయిన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించడం విద్యా మౌలిక వసతుల మెరుగుదలకు దోహదం చేస్తుందని తెలిపారు.ఇంకా, యువత అభివృద్ధి కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకానికి రూ.6000 కోట్లు కేటాయించడం యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా కీలక అడుగని భాను అభిప్రాయపడ్డారు.విద్యార్థులు, యువత సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని, ఇలాంటి ప్రజా హిత నిర్ణయాలు కొనసాగించాలని ఆయన కోరారు

# అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్
# జీవి శ్యాశీ ప్రసాద్ లాల్ ఆకస్మిక తనిఖీలు





వెల్దండ మార్చి 20 మన సాక్షి: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జీవి శ్యాంప్రసాద్ లాల్ శుక్రవారం వెల్దండ మండల పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు రామకృష్ణ సాగు చేస్తున్న మునగ తోటను పరిశీలించారు. తోట నిర్వహణ మొక్కల పెరుగుదల నీటి వినియోగ భృతి విచారణ పరిశీలించి రైతులకు మరింత సాంకేతిక మార్గదర్శకత అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం బొల్లంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన ఆవుల షెడ్డు సందర్శించి, పశు సంవర్ధక కార్యకలాపాలకు ఉపయోగంగా ఇండియాలో నిర్వహణపై దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లను పరిశీలించి, పనుల నాణ్యతను, నిర్దేశిత గడువు లోపల పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గుండాల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బొల్లంపల్లిలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ అధికారులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ చిన్న ఓబులేసు, ఏపీ డి చంద్రశేఖర్, ఎంపీడీవో ఈసం కృష్ణయ్య ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీవో ఈశ్వర్ జి, ఏపీఎం జంగయ్య, సంతోష్, ఈసీ దేవేందర్, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, సర్పంచులు సత్తూరి ప్రసాద్ గౌడ్, జక్కుల శిరీష వెంకటేష్, ఉప సర్పంచ్ రామకృష్ణ,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుడు కొర్ర శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతుల
# 50వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు వెల్లువ

**- శుభాకాంక్షలు తెలిపిన**
**మాజి కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్ కుటుంబం**



**కీసర, మార్చి 20,(అక్షర గళం) :** మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకలు గురువారం బోయిన్ పల్లిలోని ఆయన నివాసంలో దమ్మాయిగూడ



మున్సిపల్ మాజి కౌన్సిలర్ మంగళ పురి వెంకటేష్ కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి శ్రీ పరభావ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రంజాన్ పండుగను ముస్లిం సోదరులు
# ఆనందంగా జరుపుకోవాలి

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు.**




కల్వకుర్తి,మార్చ్ 20(అక్షరగళం): రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కల్వకుర్తి నియోజకవర్గం నాయకులు జూపల్లి భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి ముగిసిన ఉపవాసం దీక్షలు ఆకాశంలో మెరిసిన నెలవంక మీ ఇళ్లల్లో ఆనంద కాంతులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ ముస్లిం సోదరులు సోదరిమనులకు ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తలసాని అనిల్ రెడ్డి. ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన బోయ బక్కయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. అదేవిధంగా బొమ్మరాషిపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం మృతుని కుటుంబానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తలసాని అనిల్ రెడ్డి 5000/- ఆర్థిక సహాయం అందజేసి మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి ఆరిఫ్ మాజీ ఉపసర్పంచ్ కంతం యాదయ్య కాంగ్రెస్ నాయకులు బండి భాస్కర్, కంటం వెంకటేష్, మాదారం ప్రేమయ్య, ఆలకుంట సత్తయ్య, ఎం చంద్రశేఖర్ గౌడ్, తాడం ఆంజనేయులు, గోవిందు రాజు యాదవ్, సుల్తాన్, అల్వాల్ రెడ్డీ, భూషణ్ గౌడ్, జంగయ్య, చెనయ్య, కాంగ్రెస్ నాయుకులు తలసాని యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప టెంపుల్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన తోటకూర వజ్రెష్ యాదవ్




**నాగారం, మార్చి 20,(అక్షర గళం) :**మేడ్చల్ నియోజకవర్గం మల్కాజ్గిరి కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్, రాంపల్లిలో నిర్వహించిన బీరప్ప టెంపుల్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువత ప్రతిభ వెలుగులోకి వస్తుందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇవి దోహదపడతాయని అన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, విజయం సాధించేందుకు క్రీడాస్ఫూర్తితో ఆడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాహకులు, క్రీడాకారులు, యువకులు, అభిమానులు,ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డిసిసి ఉపాధ్యక్షుడిగా
# యెన్నం భూపతి రెడ్డి



వెల్దండ మార్చి 20 (అక్షర గళం) వెల్దండ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా యెన్నం భూపతిరెడ్డి నియమితులయ్యారు


## కల్వకుర్తిలో 1,000 మందికి రంజాన్ తోఫా



కల్వకుర్తి మార్చి 19 (అక్షర గళం) కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో వెయ్యి ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను మున్సిపల్ ఛైర్పర్సన్ బృంగి రత్నమాల శుక్రవారం పంపిణీ చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతి పండుగను సోదరభావంతో జరుపుకోవాలని ఆమె సూచించారు. ముస్లింలు సంతోషంగా పండుగ జరుపుకోవాలన్నదే ప్రభుత్వ ఆశయమని ఆమె పేర్కొన్నారు.చేశారు. ఈ కార్యక్రమంలో =ణా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్ మబ్బు రామరాజు, ఏజాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రమాకాంత్ మసూద్, ఖలీల్ చిత్తారి శ్రీను, సోఫి,వాజీద్,అజీమ్,అయ్యాఖాన్, ముక్తాదర్,ఆరిఫ్, రెహమాన్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## లింగ నిర్ధారణ నిర్వహించడం చట్టరీత్యా నేరం

**- నేరమని జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ చైర్మన్, డా.సి ఉమాగౌరి**



**అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి :** ఇప్పటివరకు నమోదు కాని సౌకర్యాలలో లింగ నిర్ధారణ నిర్వహించడం లేదా సహాయం చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా స్థాయి సలహా కమిటీ చైర్మన్, డా.సి ఉమాగౌరి అన్నారు. డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైసోరీ కమిటి సభ్యులతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో గర్భధారణ పూర్వ , గర్భస్త్ర పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం 1994 ఢ రూల్స్ 1996 క్రింద అల్ట్రాసౌండ్ సోనోగ్రఫీ కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు ,ఇమేజింగ్ కేంద్రాల స్థాపన కోసం దరఖాస్తు చేస్తున్న కొత్త సంస్థల ఆమోదంపై చర్చించడానికి సమావేశం అయ్యారు . వారు ఇప్పటికే ఉన్న కేంద్రాల పునరుద్ధరణలను కూడా ప్రస్తావించారు . చట్టం యొక్క ఖచ్చితమైన అమలు కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. జిల్లా స్థాయి సలహా కమిటీ తాజా సంస్థలు , పునరుద్ధరణల కోసం దరఖాస్తులను చర్చించి ఆమోదించింది. గర్భధారణ పూర్వ , గర్భస్త్ర పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం1994 ఢ రూల్ 1996 యొక్క కచ్చితంగా అమలు కోసం కమిటీ సభ్యులు విలువైన సలహాలు అందించారు. సమావేశాన్ని ఉద్దేశించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఢ ఆరోగ్య అధికారి డా.సి ఉమాగౌరి మాట్లాడుతూ అబ్బాయి లేదా అమ్మాయి లింగ ఎంపిక నిషేధించబడింది చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహిస్తుందన్నారు. చట్టంలో పేర్కొన్న వాటి కోసం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం లింగ నిర్ధారణ పరీక్షలు డయాగ్నస్టిక్ టెక్నిక్‌లను అమలు చేయకూడదని హెచ్చరించారు.ఈ సమావేశంలో డాక్టర్ గురు భార్గవ్ , శిశువైద్యుడు, సభ్యుడు డాక్టర్ స్వర్ణలత, గైనకాలజిస్ట్, సభ్యురాలు డాక్టర్ డి స్వర్ణలత, జన్యు శాస్త్రవేత్త, సభ్యురాలు కుమార కృప, ఎన్జీఓ కాప్రె డీఎం, సభ్యులు హైమవతి, ఎన్జీఓ,సభ్యురాలు సమావేశానికి పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్
## సహకారంతో ఇద్దరు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



కల్వకుర్తి మార్చ్ 19 (అక్షర గళం) కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన బొంగం మోగులయ్య గారు, కౌకుంట్ల శంకర్ గౌడ్ ఇద్దరు అనారోగ్యంతో మరణించిన. విషయాన్ని పంజుగుల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఢ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుల కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి పెద్దబాబు చదువుకు సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దారమోని గణేష్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు ఖాజా,రోడ్డ ప్రభాకర్,ముచ్చింతల వెంకటయ్య,పార్టీ ప్రధాన కార్యదర్శి కాంపల్లి వెంకటయ్య,రామస్వామి, హనుమకొండ సత్యం, ఆంధ్రయ్య, నాని,సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## CMRF చెక్కును అందజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవంచ నర్సింహారెడ్డి



కల్వకుర్తి మార్చి 19 (అక్షర గళం) శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో తలకొండపల్లి గ్రామం వాస్తవ్యులు కొత్తూరు యాదమ్మకు 30,500 రూపాయల చెక్కును నరసింహారెడ్డికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అజీమ్,రవీందర్ యాదవ్, డిగ్రీ కృష్ణ, పెరుమాళ్ళ రమేష్, మీసేవ మల్లేష్ తుమ్మ నరసింహ నూకం శేఖర్ జూలపల్లి శ్రీను సురేష్ పాండు పురుషోత్తం శేఖర్ అంజి శశికాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పేద ముస్లింలకు అండగా ప్రభుత్వం

- రంజాన్ తోఫా పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్



**కల్వకుర్తి మార్చి 19 (అక్షర గళం)** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి నియోజకవర్గం వివిధ మండల గ్రామాలలో శుక్రవారం రంజాన్ తో పాలను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ముస్లిం సోదరులు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రంజాన్ తోఫా ను అందజేస్తోందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.వెల్జాల్ లో లబ్ధిదారులకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మాట్లాడుతూ అన్ని మతాల పండుగలను గౌరవించడం మరియు పేదలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పవిత్ర రంజాన్ మాసంలో క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని, నియోజకవర్గ ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలుతెలియజేశారు.?ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జి. శ్రీనివాస్ మూర్తి మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీల అధ్యక్షులు ఎండి ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , పి అశోక్ బాబు, వద్దే రాజు, సి లింగం యాదవ్, ఎండి. అబ్బాస్, పుల్జాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నంబర్ 307 ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి: ఆకుల సతీష్



అక్షర గళం, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం పరిధిలోని సర్వే నంబర్ 307 ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆకుల సతీష్ అభినందించారు. ఈ ప్రాంతంలో 317 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇప్పటికే వివిధ శాఖలకు దాదాపు 265 ఎకరాలు కేటాయించినప్పటికీ, స్థానిక ప్రజల అవసరాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.కుత్బుల్లాపూర్, ప్రగతి నగర్, నిజాంపేట్, దుండిగల్ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు సరైన క్రీడా మైదానం లేకపోవడం బాధాకరమని తెలిపారు. యువత ఆరోగ్యం, క్రీడా అభివృద్ధి, శారీరక , మానసిక వికాసం కోసం సర్వే నంబర్ 307లో కనీసం 20 ఎకరాలు క్రీడా స్టేడియం కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గత నెల కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో ఫిర్యాదు చేశాను చెప్పడంతోఈ మేరకు అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించగా, ఆయన కలెక్టర్‌తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటకానికి పదివేల విరాళం అందజేసిన జూపల్లి భాస్కరరావు






**కల్వకుర్తి మార్చ్ 20 (అక్షర గళం):** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని జూపల్లి గ్రామంలో ఉగాది పండుగను శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటకానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు జూపల్లి భాస్కరరావు పదివేల విరాళాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జూపల్లి భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు ఎండి సిరాజ్ సీమర్ల సత్యం యాదవ్ కొండల్ గౌడ్ బ్రహ్మంగారి నాటక బృందానికి కొండల్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు.

## సర్వే నంబర్ 307లో 20 ఎకరాలు క్రీడా స్టేడియం కోసం కేటాయించాలి: ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, పీపుల్స్ న్యూస్ : సర్వే నంబర్ 307లో కనీసం 20 ఎకరాలు క్రీడా స్టేడియం కోసం కేటాయించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం పరిధిలోని సర్వే నంబర్ 307 ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను అభినందించారు. ఈ ప్రాంతంలో 317 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇప్పటికే వివిధ శాఖలకు దాదాపు 265 ఎకరాలు కేటాయించినప్పటికీ, స్థానిక ప్రజల అవసరాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.కుత్బుల్లాపూర్, ప్రగతి నగర్, నిజాంపేట్, దుండిగల్ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు సరైన క్రీడా మైదానం లేకపోవడం బాధాకరమని తెలిపారు. యువత ఆరోగ్యం, క్రీడా అభివృద్ధి, శారీరక , మానసిక వికాసం కోసం ఇప్పటికే గత నెల కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో ఫిర్యాదు చేశాను చెప్పడంతోఈ మేరకు ఆయన కలెక్టర్‌తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మార్చ్ 20(అక్షర గళం):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కల్వకుర్తి పట్టణంలో ఈద్గాల వద్ద జరిగే ముస్లిం సోదరుల ప్రార్థన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొంటారని కల్వకుర్తి మాజీ సర్పంచ్ శుక్రవారం మీడియాకు బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమానికి 9:30 గంటలకు ఎమ్మెల్యే హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పార్టీ నాయకులు హాజరుకావాలని ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్దకు హాజరుకావాలని కోరారు.

## ఉగాది పండుగ సందర్భంగా ఎర్రగుడి గ్రామం నందు రాతిదూలం పోటీలు

- పోటీలను ప్రారంభించి,విజేతలకు నగదును అందజేసిన బాడదా కార్తీక్.



**తుగ్గలి:**మండల పరిధిలోని గల గుత్తి ఎర్రగుడి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఎద్దుల బండలాగుడు పోటీలను గ్రామ పెద్దల సమక్షంలో బాడదా కార్తీక్ గురువారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులను ఎంతగానో ప్రోత్సహించి పోటీలను ప్రారంభించినందున గ్రామ రైతులు, గ్రామ పెద్దలు బాడదా కార్తీక్ ను శాలువాను కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ బండలాగుడు పోటీలలో 8 జతల కాడెలు పాల్గొన్నారు.హోరా హోరీగా జరిగిన బండలాగుడు పోటీలలో ప్రతిభ కనబరిచిన వృషభ యజమానులకు బాడదా కార్తీక్ మొదటి బహుమతిగా 15000 రూపాయలను,రెండవ మరియు మూడవ బహుమతులుగా 10 వేలను మరియు 5 వేలను గ్రామ పెద్దలు గెలుపొందిన వృషభ యజమానులకు అందజేశారు.ఈ సందర్భంగా బాడదా కార్తీక్ మాట్లాడుతూ ఉగాది పండుగ అనేది రైతులకు ఎంతో ముఖ్యమైన పండుగని,ఉగాది పండుగ సంతోషంగా నిర్వహించుకోని రైతులు సంతోషంగా ఉండాలని గ్రామాలలో ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాడదా కౌశిక్, గ్రామ పెద్దలు,ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు

## కాటికి పంపేదాకా ఆగని కసాయి బంధ

- ప్రాణముండగానే శ్మశానానికి శ్రీధర్ - రక్తం పంచుకున్నోళ్లే రాక్షసులైతే.. ఇక దిక్కెవరు?
- భారమనుకున్నారో, బాధ్యత విస్మరించారో గానీ.. నిస్సహాయుడిని నిర్దాక్షిణ్యంగా వదిలేసిన వైనం!

**జగిత్యాల,** కన్నవారు, ఉన్నవారు అండగా నిలవాల్సిన క్లిష్ట సమయంలో కసాయిగా మారిన వైనం జగిత్యాల పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. రక్తసంబంధం అని కూడా చూడకుండా, ప్రాణాలతో ఉన్న వ్యక్తిని మృత్యువు ఒడిలోకి నెట్టేలా స్మశానవాటికలో వదిలివెళ్లిన అమానుష ఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. వివరాల్లోకి వెళ్తే, శ్రీధర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా రెండు కిడ్నీలు పాడై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆర్థిక పరిస్థితి సహకరించకో లేక సేవ చేసే ఓపిక లేకనో తెలియదు కానీ, అతని కుటుంబ సభ్యులు అత్యంత దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న శ్రీధర్‌ను బతికించుకోవాలని చూడాల్సింది పోయి, ఇక చనిపోతాడనే భావనతో అమానవీయంగా పట్టణంలోని స్మశానవాటికలో పడవేసి వెళ్ళిపోయారు. కనీసం మానవత్వం లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని అలా వదిలేయడం స్థానికంగా పెను దుమారం రేపింది. నిజానికి, ఆధునిక సమాజంలో మనుషుల మధ్య మమతలు ఎంతలా మంటగలుస్తున్నాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. ఆసుపత్రి బెడ్‌పై ఉండాల్సిన వ్యక్తిని, అనాథలా శ్మశానానికి చేర్చడం వెనుక ఉన్న కర్కశత్వం చూసి సభ్య సమాజం ముక్కున వేలేసుకుంటోంది. ప్రాణం పోయే వరకు కూడా కళ్ళల్లో వత్తులు వేసుకుని కాపాడాల్సిన కన్నప్రేమ, ఇక్కడ కాలయముడిగా మారింది. కనీసం అంతిమ సంస్కారాల దాకైనా ఆగలేని ఈ తొందరపాటు, మానవ సంబంధాలలోని డొల్లతనాన్ని ఎత్తిచూపుతోంది.అయితే, స్మశానవాటికలో ఎవరో మూలుగుతున్న శబ్దాన్ని విన్న స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా, దీన స్థితిలో ఉన్న శ్రీధర్ కనిపించాడు. మానవత్వం ఇంకా చావలేదని నిరూపిస్తూ స్థానికులు తక్షణమే స్పందించి అతనికి నీళ్లు అందించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం అతడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శ్రీధర్ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కన్నవారిని కడదాకా కాపాడాల్సిన కుటుంబ సభ్యులే ఇలాంటి క్రూరమైన చర్యకు పాల్పడటం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమాజం ఎటువైపు వెళ్తోందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఈ దారుణంపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సమాచారం.

# వస్త్రనగరి ఉక్కిరిబిక్కిరి..

## - సిరిసిల్ల పరిశ్రమపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం



**రాజన్న సిరిసిల్ల:** రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యంతో ఇప్పటికే ఆగమైన సిరిసిల్ల వస్త్రపరిశ్రమ, పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో మరింత ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. వార్ ఎఫెక్ట్‌తో క్రూడాయిల్ ధరలు పెరగడంతో వస్త్ర పరిశ్రమలో ఉపయోగించే యార్న్, రసాయనాల ధరలు అమాంతం పెరుగడంతో సిరిసిల్లలోని పాలిస్టర్, కాటన్ పరిశ్రమ సందిగ్ధంలో పడింది. ఇప్పటికే ప్రభుత్వ అరకొర ఆర్డర్లతో ముక్కుతూ.. మూలుగుతూ నడుస్తుండగా, తాజా పరిస్థితులతో మరింత ఆందోళనకరంగా మారింది. గుజరాత్ రాష్ట్రం సిల్వాస నుంచి పాలిస్టర్ యార్న్ దిగుమతి, కాటన్ యార్న్ ఆంధ్రా, తమిళనాడు నుంచి రావాల్సి ఉంటుంది. క్రూడాయిల్, ఇంధన ధరలు పెరగడంతో రవాణాపై ప్రభావంపడి యార్న్ రేట్లు పెరిగాయి. 20 రోజులుగా పెట్టుబడితో పాటు గిట్టుబాటు ధర రాని పరిస్థితులు కనబడటంతో యజమానులు, ఆసాములు, కార్మికులు ఆందోళన చెందుతున్నారు.ఇటు ప్రభుత్వ ఆర్డర్లను టెండర్ల ద్వారా గుజరాత్ కంపెనీలకు సర్కార్ కట్టబెట్టడంతో కార్మికులకు చేతినిండా పనిలేకుండాపోయింది. ఇచ్చిన ఆర్డర్లకు ప్రభుత్వం ధరలు తగ్గించడంతో గిట్టుబాట ధర రాక వస్త్రోత్పత్తికి విఘాతం కలుగుతున్నది. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆనాటి కేసీఆర్ సర్కార్ వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్లు, బతుకమ్మ చీరలు ఇచ్చి ఆదుకున్నది. ప్రస్తుతం యుద్ధ ప్రభావంతో భారీగా పెరిగిన యార్న్ ధరలతో వస్త్రోత్పత్తి ముందుకు సాగడం గగనంగా మారింది. ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడేసి ఆదుకోవాలి, లేదంటే వస్త్ర పరిశ్రమలోని 6 వేల మంది కార్మికులు పనిలేకుండా రోడ్డు మీద పడే దుస్థితి వస్తుంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆగమాగం: యార్న్ రేట్లు పెరగడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆగమైపోయింది. గత నెలలో వచ్చిన యార్న్ ఇప్పటికే వినియోగించుకోవడంతో తదుపరి యార్న్ కోసం ఆందోళన చెందుతున్నారు. పాలిస్టర్ యార్న్ కిలోకు రూ.107 ఉండగా అదనంగా మరో రూ.33 పెరిగి, రూ.140కి చేరింది. కాటన్ యార్న్ పాత రేటు కిలో రూ.152 ఉండగా రూ.16 పెరిగి రూ.168 చేరింది. అద్దకం పరిశ్రమలో వినియోగించే రసాయనాల ధరలు 30 శాతం పెరగడంతో అదనంగా మీటరు వస్త్రం తయారీకి రూ.5 నుంచి రూ.6 భారం పడుతున్నంది. ఇదిలా ఉంటే.. ప్రభుత్వం మాత్రం అందించిన ఆర్డర్లకు ధర తగ్గించడం గమనార్హం. దీంతో వస్త్ర పరిశ్రమ యజమానులు, అసాములు, కార్మికులు అందోళన చెందుతున్నారు. అంతంత మాత్రంగా నడుస్తున్న పరిశ్రమలు యార్న్ రేటుతో మూతపడే పరిస్థితి నెలకొంది. దీంతోపాటు 20 రోజులగా వస్త్రోత్పత్తి నిల్వలు పేరుకుపోయాయి.సర్కార్‌పైనే భారం..: యుద్ధ ప్రభావం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై తీవ్రంగా పడింది. సిరిసిల్ల పరిశ్రమకు దక్కాల్సిన ప్రభుత్వ అర్డర్లను ఇటీవలే టెండర్ల ద్వారా గుజరాత్‌కు చెందిన కంపెనీలకు అప్పజెప్పారు. దీంతో సిరిసిల్లకు దక్కాల్సిన రూ.60 కోట్ల ప్రభుత్వ ఆర్డర్లు దూరమయ్యాయి. ఇటు యుద్ధ ప్రభావంతో నూలు ధరలు పెరిగి.. పెట్టుబడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో వస్త్రోత్పత్తి భారమైంది. దీంతో కాటన్, పాలిస్టర్‌లోని 6 వేల మంది కార్మికులు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. యార్న్ రేటు పెరగడంతో కాటన్, పాలిస్టర్ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పెట్టుబడితో పాటు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు నష్టాల్లో ఉండడంతో పరిశ్రమ నిర్వహణ కార్మికులకు ఉపాధిలేక ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉండాలని కార్మికులు వేడుకుంటున్నారు.రోజూ 18 లక్షల మీటర్ల వస్త్రోత్పత్తి: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ప్రతిరోజూ 18 లక్షల మీటర్ల వస్త్రోత్పత్తి జరుగుతున్నది. పాలిస్టర్ పరిశ్రమలో 15 లక్షల మీటర్లు, కాటన్ పరిశ్రమలో 3 లక్షల మీటర్లు వస్త్రోత్పత్తి జరుగుతున్నంది. 18 వేల మరమగ్గాలపై పాలిస్టర్ వస్త్రోత్పత్తి జరగగా.. 4 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. 5 వేల మరమగ్గాలపై కాటన్ వస్త్రోత్పత్తి జరుగుతున్నది. రెండు పరిశ్రమల్లో 200 మంది యజమానులు, 1600 మంది అసాములు, 6 వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు.

20 రోజులుగా 3.60 కోట్ల మీటర్ల వస్త్రోత్పత్తి జరిగి వీటి నిల్వలు పేరుకుపోయాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం పరిశ్రమను ఆదుకోవాల్సి ఉండగా పట్టించుకోకపోవడమే ఇందుకు కారణం. ఇది ఇలాగే కొనసాగితే పాలిస్టర్, కాటన్ పరిశ్రమలు మూతపడి కార్మికులు రోడ్డునపడే పరిస్థితి వస్తది.క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం సహకరించాలి: క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం పరిశ్రమకు సహకరించాలి. గత బీఆర్ఎస్ సర్కార్ కరోనా లాంటి విపత్కర పరిస్థితిలోనూ బతుకమ్మ చీరెలు, తదితర ఆర్డర్లు ఇచ్చి సంక్షోభంలేకుండా చూసింది. యుద్ధ ప్రభావంతో యార్న్ రేట్లు పెరిగి.. కాటన్, పాలిస్టర్ పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. పెట్టుబడితోపాటు గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంది. మీటరు వస్త్రానికి అదనంగా రూ.5 నుంచి రూ.6 భారం పడటంతో వస్త్రోత్పత్తి నిర్వహణ కష్టంగా మారింది. 20 రోజులుగా యార్న్ ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ప్రభుత్వమే సహకరించి మాంద్యాన్ని నివారించాలి. వస్త్ర పరిశ్రమకు అండగా నిలవాలి.

### లారీలో అక్రమంగా తరలిస్తున్న

# నల్లబెల్లం స్వాధీనం

**- ముగ్గురు అరెస్ట్, లారీ సీజ్**



**మహబూబాబాద్** జిల్లా టాస్క్ ఫోర్స్, కురవి పోలీస్ సంయుక్త ఆపరేషన్లో భాగంగా అక్రమ సారాయి తయారీకి ఉపయోగించే నల్లబెల్లం రవాణాపై చర్యలు చేపట్టారు. చిత్తూరు నుండి మహబూబాబాద్ వైపు అక్రమంగా తరలిస్తున్న లారీని కురవి శివారు సోమ్లా తండా సమీపంలో ఆపి తనిఖీ చేయగా, అందులో సుమారు ?8,00,000 విలువైన 70 క్వింటాళ్ల నల్లబెల్లం మరియు 10 క్వింటాళ్ల పట్టిక స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులు గుగులోత్ సుమన్, ఆరెపల్లి మధు, బొల్లా విజయ్ కుమార్ లను అరెస్ట్ చేసి, లారీని సీజ్ చేసారు. ఈ ఆపరేషన్లో టాస్క్ ఫోర్స్ సిఐ హతీరామ్, ఎస్సై తాహేర్ బాబా, కురవి ఎస్సైగంగ్రాతి సతీష్, ఎస్సై జయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## దోర్నాల ఘాట్ రోడ్డులో 'దెయ్యాల మలుపు' వద్ద ప్రమాద నివారణ చర్యలు

**- ఇన్వర్టెడ్ మిర్రర్ ఏర్పాటు**



**ఒంగోలు** శ్రీశైలం ఘాట్ రోడ్డులోని అత్యంత ప్రమాదకరమైన బ్లాక్స్పాట్ 'దెయ్యాల మలుపు' వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు దోర్నాల పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వైపాలెం సి.ఐ గారు, దోర్నాల పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా ఇన్వర్టెడ్ మిర్రర్ (ఎనిలవతీబివట ఓతితీతీనీతీ) ఏర్పాటు చేశారు. ఈ మిర్రర్ ఏర్పాటు వల్ల డ్రైవర్లు ముందస్తుగా అప్రమత్తమై, ఎదురెదురు ఢీకొనే ప్రమాదాలను (ఊవజీట-నీని ఇనీశ్రీశ్రీతిబతినీనిబ) నివారించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ఘాట్ రోడ్డులోని ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో కూడా త్వరలో మరిన్ని భద్రతా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరించి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


### నాసిరకం విత్తనాలతో నష్టపోయామంటూ

## వరి కంకులతో రైతుల ధర్నా

**ఖమ్మం** సత్తుపల్లి పట్టణంలోని వెంకటరమణ సీడ్స్ ముందు తమకు విక్రయించిన శ్రీరామ్ సీడ్స్ వారి ఆర్ఎన్ఆర్ 15048 విత్తనాలతో వరి కంకుల నిండా తాలు గింజలు వచ్చి నష్టపోయామంటూ ఆందోళనకు దిగిన రైతులు సిద్ధారం, రేజర్ల, గౌరు గూడెం గ్రామాలకు చెందిన రైతులు వెంకటరమణ సీడ్స్ షాపు యందు శ్రీరామ్ సీడ్స్ వారి ఆర్ఎన్ఆర్ 15048 విత్తనాల 20 ఎిఙ ల బ్యాగ్ ను 1300 రూపాయల చొప్పున 200 బ్యాగులను కొనుగోలు చేసి సుమారు 500 ఎకరాలలో వరి పంట వేశారు..వరి ఈనిన తర్వాత అధిక శాతం కంకులలో తాలువడ్లు రావడంతో వెంకటరమణ సీడ్స్ షాప్ యజమాని ప్రసాదని సంప్రదించడంతో సీడ్స్ వారికి తెలుపుతానంటూ కాలయాపన చేస్తూ పట్టించుకోక పోవడంతో వ్యవసాయ అధికారి యా కీ కూడా తమ సమస్యను తెలిపారు.. ఎంతకు షాప్ అతను పట్టించుకోకపోవడంతో గత ఆరు రోజుల నుండి అతన్ని కలవడానికి ప్రయత్నిస్తున్నా కానీ షాప్ యజమాని షాప్ ను మూసి వెళ్ళిపోతున్నాడని ఈరోజు సుమారు 40 మంది రైతులు ఆందోళనకు దిగారు ..ఈ రోజు కూడా షాప్ అతను మూసి వెళ్లడంతో తమకు దిక్కు ఎవరని ప్రశ్నిస్తూ తాము వెంకటరమణా సీడ్స్ షాపులో విత్తనాలు కొని నాశనమయ్యామని తమను ప్రభుత్వమే ఆదుకొని నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు

### భద్రాచలం సమీపంలో

## ఐదుగురు యువకులు గల్లంతు



ఆంధ్రతెలంగాణ సరిహద్దు ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కూనవరం రోడ్డులోని కొల్లుగూడెం ఇసుక ర్యాంపు వద్ద స్నానానికి వెళ్లిన యువకుల్లో ఐదుగురు గల్లంతయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం, భద్రాచలానికి చెందిన మొత్తం ఏడుగురు యువకులు నదిలో స్నానానికి దిగగా, ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. అయితే మిగతా ఐదుగురు నీటిలో కనిపించకుండా పోయినట్లు తెలుస్తోంది. ఈ ఘటన చోటుచేసుకున్న ప్రదేశం ఆంధ్రతెలంగాణ సరిహద్దు ప్రాంతంగా ఉండడంతో, అది ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## సిక్కోలు జిల్లా కేంద్రంలో డిజిటల్ అరెస్ట్ వలలో చిక్కిన విశ్రాంత డీఎమ్‌డహెచ్‌ఓ కృష్ణ మోహన్

**- ముంబై పోలీసులమంటూ కేటుగాళ్ల బెదిరింపులు**

**- హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులో ఇరికిస్తామంటూ బ్లాక్ మెయిల్**

**- 'సెక్యూరిటీ బాండ్' పేరిట దఫదఫాలుగా రూ.56 - లక్షల దోపిడీ**

**- శ్రీకాకుళం టూటౌన్ పీఎస్ లో కేసు నమోదు**

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లాకేంద్రంలో మరో భారీ సైబర్ మోసం వెలుగుచూసింది. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సైబర్ కేటుగాళ్లు ఓ విశ్రాంత ఉన్నతాధికారిని బురిడీ కొట్టించి అక్షరాలా రూ.56 లక్షలు కాజేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం నగరంలోని పీఎన్ కాలనీకి చెందిన విశ్రాంత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కృష్ణమోహన్ ఈ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని భారీ మూల్యం చెల్లించుకున్నారు. సైబర్ నేరగాళ్లు కృష్ణమోహన్ కు ఫోన్ చేసి తాము ముంబై పోలీసులమని పరిచయం చేసుకున్నారు. "మీకు హ్యూమన్ ట్రాఫికింగ్ (మానవ అక్రమ రవాణా) ముఠాతో సంబంధాలు ఉన్నాయి. మీపై కేసు నమోదైంది. మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నాం" అంటూ తీవ్రస్థాయిలో బెదిరించారు. తనకు అలాంటి వారితో ఎలాంటి సంబంధం లేదని, తాను ఎలాంటి తప్పు చేయలేదని కృష్ణమోహన్ ఎంత మొత్తుకున్నా వారు వినిపించుకోలేదు. ఈ కేసు నుంచి బయటపడాలంటే 'సెక్యూరిటీ బాండ్' కింద వెంటనే నగదు చెల్లించాల్సిందేనని, లేకపోతే అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో ఆందోళనకు గురైన కృష్ణమోహన్ వారు చెప్పిన విధంగా గత ఏడాది డిసెంబరు 17 నుంచి పలు దఫాలుగా బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేశారు. ఇలా ఏకంగా రూ.56 లక్షల వరకు సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాల్లో జమ చేశారు.

**కుటుంబ సభ్యుల ఆరాతో వెలుగులోకి..** కొద్దిరోజులపాటు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన బాధితుడు, చివరకు తన భార్యకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు అప్రమత్తమై దీనిపై ఆరా తీయగా ముంబైలో ఎలాంటి కేసు లేదని, ఇది పూర్తిగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో దేశవ్యాప్తంగా జరుగుతున్న మోసమని నిర్ధారించుకున్నారు. వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితుడు కృష్ణమోహన్ శ్రీకాకుళం టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. సైబర్ మోసంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టూటౌన్ ఎస్ఐ మధుసూదనరావు కేసు నమోదు
చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## తెలుగుగంగ కాలువలో మృతదేహం లభ్యం



**నెల్లూరు** మూడు రోజుల క్రితం చాగణం గ్రామానికి చెందిన బంకాపురి మణికంఠ(20) అనే యువకుడు కనపడకుండా పోగా అతని మృతదేహం తెలుగుగంగ కాలువలో లభ్యం నెల్లూరు జిల్లా సైదాపురం మండలం చాగణం గ్రామానికి చెందిన బంకాపురి మణికంఠ(20) వా/హ సుబ్బయ్య అనే యువకుడు మంగళవారం సాయంత్రం నుండి కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు సైదాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, అనంతరం గాలింపు చర్యల్లో భాగంగా యువకుడు బైక్ జోరెపల్లి తెలుగు గంగ కాలువ సమీపంలో ఉన్నట్టు గుర్తించి కాలువ వెంబడి వెతకగా రెండు రోజుల తర్వాత మణికంఠ మృతదేహం నీటిలో తేలియాడుతూ కనిపించడంతో మృతదేహాన్ని వెలికి తీసి గురువారం పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించారు .. మృతికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



హైదరాబాద్ కు చెందిన ముత్తా గౌతమ్ దంపతులు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీని అందజేశారు.

### ముఖ్యమంత్రి పర్యటనలో

## అప్రమత్తంగా ఉండండి

**- ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు పాటు తిరుపతి, తిరుమల పర్యటన ఉండడంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ అప్రమత్తంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారుల ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న మార్గాలలో జరుగుతున్న ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి 20,21 తేదీల్లో ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా తిరుపతి, తిరుమల కు రానున్నారని, ముఖ్యమంత్రి పర్యటన మార్గాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్లపైన ఎటువంటి గుంతలు లేకుండా చూడాలని, డివైడర్ల మధ్యలో మొక్కలు కత్తిరించాలని, రోడ్డు పక్కన మట్టి, విరిగిన చెట్ల కొమ్మలు లేకుండా శుభ్రం చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలిపిరి, జూ పార్కు రోడ్ల పక్కన ఎటువంటి దుకాణాలు పెట్టకుండా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, డిసిపీ దేవి కుమారి, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## నోటి ఆరోగ్యం.. మీ శరీర సౌభాగ్యం,

### చిన్నపాటి నిర్లక్ష్యం..మీ నోటి ఆరోగ్యానికి పెద్ద నష్టం..




**డా అడ్డాల** స్థానిక రమణయ్య పేట వద్ద ఉన్న ఆడబాల ట్రస్ట్ లో శ్రీ సత్య దంత వైద్యశాల వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ నోటి అరోగ్య దినోత్సవం సందర్భంగా మహిళలకు దంత ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధ పట్ల అవగాహన కల్పించి, అందరికీ టూత్ బ్రష్లు, టూత్ పేష్టుఅందచేసారు. ఈ సందర్భంగా డా అడ్డాల మాట్లాడుతూ "ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 20న జరుపుకుంటారని , నోటి ఆరోగ్యం అంటే కేవలం తెల్లటి దంతాల గురించి మాత్రమే కాదని, ఇది మొత్తం శరీర ఆరోగ్యానికి ప్రతిబింబం అని, నోటిలో బ్యాక్టీరియా పెరిగితే అది గుండె జబ్బులు, మధుమేహం మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని అన్నారు,
ఆరోగ్యకరమైన చిరునవ్వు కోసం రోజుకు రెండుసార్లు (ఉదయం మరియు పడుకునే ముందు) ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్‌తో బ్రష్ చేయాలని, ఆహారం తీసుకున్న తరువాత నోటిని శుభ్రం గా ఒక నిమిషం పాటు పుక్కిలించాలని కోరారు,ఆహారపు అలవాట్ల లో చక్కెర పదార్థాలు, కూల్ డ్రింక్స్ మరియు జిగటగా ఉండే స్వీట్లను తగ్గించాలని, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలని కోరారు. సిగరెట్లు, చుట్టలు మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ఇవి నోటి క్యాన్సర్‌కు ప్రధాన కారణం అవుతాయని, అలాగే చిగుళ్ళ నుండి రక్తం కారడం.?నోటి నుండి దుర్వాసన రావడం.పళ్ళు సలపడం, నోటిలో తగ్గని పుండ్లు వంటి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా దంత వైద్యుల ను సంప్రదించాలని సూచించారు. 'ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుడిని సంప్రదించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పెద్ద సమస్యలను అరికట్టవచ్చని అన్నారు"ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

## 628,342 ఉద్యోగాలు 20 నెలల్లో ఇచ్చారు

**- టీడీపీ నేతలు**

**తిరుపతి** జాబ్ క్యాలెండర్ ప్రకటించారు నారా లోకేష్. యువత మెరిట్ ట్రాన్స్పరెన్సీ టిడిపి కట్టుబడి ఉంది దానికే జాబ్ క్యాలెండర్ అనౌన్స్ చేసామని టీడీపీ నేత పనబాక లక్ష్మీ అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు సమస్యలు యువతీ యువకుల సమస్యలు ఏపి జిల్లాలో ఏ ఏ ప్రాముఖ్యత ఇవ్వాలి అక్కడ ఏ ఇండస్ట్రీస్ పెడితే ఉపయోగపడుతుంది అని ఆలోచనతో జరిగింది. మొట్టమొదటి సంతకం డీఎస్సీ మీద చేస్తామన్నారు అలాగే విద్యాశాఖ మంత్రి అవ్వగానే 3000 పైచిలుకు ఉద్యోగాలకు సంతకం చేశారు. దావుస్ పర్యటనలో 23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి 25 లక్షలు ఉద్యోగాలని ఏర్పాటు చేశారు ఆ ఘనత కుటుంబ ప్రభుత్వానిదే. 628,342 ఉద్యోగాలు 20 నెలల్లో ఇచ్చారు విద్య పోలీస్ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న యూనివర్సిటీ పోస్టులు 1500. ఇచ్చిన హామీలన్నింటినీ కూడా పూర్తి చేస్తున్నాం దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశాం, 6000 పెన్షన్ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ లో భాగంగా డబ్బులను బ్యాంకులో వేశాను బియ్యం కిసాన్ కింద కూడా రైతులకు అకౌంట్లులో వేశాం. స్వయం అనే బ్రాండ్ ద్వారా మహిళా సాధికారతకు పెద్దపీట వేశారని అన్నారు. శ్యాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఎదురు చేస్తున్న నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ను విడుదల చేశారు హోం శాఖ విద్యాశాఖ ఆయుర్ ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విభాగం సంబంధించి 20 ఏళ్లుగా నియామకాలు లేక ఇబ్బంది పడుతున్న చాక్ అన్నింటిలో మొదటగా గుర్తించి ముందుకెళ్లారు. పాట అన్నింటిని కూడా లీగల్ గా క్లియర్ చేసి జాబ్ కేలండర్ రిలీజ్ చేశారు. గతంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి నాలుగు గీసుకోవడానికి కూడా లేని క్యాలెండర్ విడుదల చేశారు ఆపద్దే మేము పోరాటం చేసాం. 28 రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేశాం. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాటిచ్చి ఎందుకు భర్తీ చేయలేదు. ఆల్రెడీ నియామకాలు చేసిన జాబ్స్ ని గుర్తించి వాటి జాబ్ కలలో చేశారు.

ఆగస్టు నెలలో ఏ నియామకాలు అక్టోబర్లో ఏ నియామకాలు గ్రూప్ 1 గ్రూప్ 2 సంబంధించి ఏ నియామకాలు నోటిఫికేషన్ కు సంబంధించి ఎప్పుడు విధులు చేస్తావు అనే వాటిని చాలా క్లారిటీగా ఇచ్చాం. గతంలో డీఎస్సీ 16000 పోస్టులకు పైగా ఇచ్చాం 125 కేసులు ఉన్నాయో హైకోర్టులో 93 సుప్రీంకోర్టులో 10 కేసులు వేసి బీఎస్సీ ని ఆపాలని చూస్తే దాన్ని సాధించాం. ఉన్నత విద్యా మండల్లో ఉన్నటువంటి సమస్యలను క్లియర్ చేసి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేశాం సత్యకుమార్ యాదవ్ కూడా 300కు పైగా హెల్త్ మిగిలిన శాఖలన్నింటిలో కూడా దీంట్లో యాడ్ చేస్తూ ముందుకు వెళ్తున్నాం. 6500 పోస్టులకు సంబంధించినటువంటి కానిస్టేబుల్ లకు స్కాలర్షిప్ తో పాటు నియామక పత్రాలు ఇచ్చాం. వైయస్ ప్రభుత్వం లో జాబ్ క్యాలెండర్ గురించి వెళ్లి అడిగితే రేప్ కేసు అత్యాయత్నం కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వం 19 కేసులు జాబ్ క్యాలెండర్ మీద నిరుద్యోగ యువతీ యువకులపై కేసులు బనాయించారని అన్నారు.గతంలో జాబ్ క్యాలెండర్ అడిగితే 11 మంది రౌడీ షీట్లను ఓపెన్ చేశారు. బైజుస్ కి విద్యాశాఖ తలకపెట్టారు ఆ పొద్దుపొద్దున కేసులు రామ పక్ష విద్యార్థితనంగానే పిడిఎఫ్ మీద కానీ ఏ విద్యార్థి సంఘాల మీద కేసును పెట్టిన వెంటనే తొలగించాము. ఒక్క సాక్షి పేపర్ తప్ప మిగతా అందరూ జాబ్ కేలండని స్వాగతించారని అన్నారు.డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది ఏ విధంగా అయితే కొత్త జీవితం లోకి అడిగిడుతుందో అదే విధంగా నారా లోకేష్ 10 వేల పోస్టులు రిలీజ్ చేసి జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఆనందం కలిగించారు. రాష్ట్రంలో యువతకు ఇదొక మేలుకొలుపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి యువకులు అభివృద్ధి పనులు ముందుకు వెళ్తారు. యువగరంలో ఇచ్చిన మాటను పూర్తిస్థాయిలో నిలబెట్టుకుని ఉగాదికి అదేవిధంగా ఇచ్చిన మాటని నెరవేర్చారు. వైసిపి ప్రభుత్వం కూల్చే ప్రభుత్వం అయితే నిలబెట్టి కట్టేటువంటి ప్రభుత్వం మాది. గతంలో ఇచ్చిన హామీలు కన్నా ఎక్కువగా పనులు చేసి చూపిస్తున్నటువంటిది ఎన్డీఏ కూటమి. యువత అన్ని విధాల ముందుగా ఉండాలని ప్రయత్నం చేస్తున్నటువంటి నాయకుడు మా యువనేత నారా లోకేష్. యువ నాయకుడు నారా లోకేష్ కు ధన్యవాదాలని అన్నారు.

# శ్రద్ధగా చదవాలి..

## ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- మండేపల్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆకస్మిక తనిఖీ**

**తంగళ్లపల్లి/రాజన్న సిరిసిల్ల (మార్చి 20)** విద్యార్థులు నిత్యం శ్రద్ధగా చదవాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలడకళాశాలలో కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది హాజరు రిజిస్టర్, కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సరుకుల నాణ్యత తనిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఆహార పదార్థాలను పరిశీలించారు. హాస్టల్ ఆవరణలో పలు అభివృద్ధి పనుల పురోగతి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులను పరీక్షల మధ్య విరామ సమయం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శ్రద్ధగా అన్ని పాఠ్యాంశాలు మరోసారి చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్ట్ లలో పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

## బడ్జెట్ ప్రసంగంను వాకౌట్ చేసిన బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్**దశుక్రవారం నాడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బహిష్కరించి సభనుంచి వాక్ ఔట్ చేసారు. చెవిలో పూలు పెట్టుకొని వాకౌట్ చేసారు. బిఆర్ ఎస్ సభ్యుల ఆందోళనతో శాసన సభ ప్రాంగణం దద్దరిల్లింది. తులం బంగారం మోసం మోసం అంటూ నినాదాలు చేసారు. రెండు లక్షల ఉద్యోగాలు మోసం మోసం. బడ్జెట్ మోసం మోసం అంటూ నినాదాలు చేస్తూ శాసన సభ ఎంట్రీ వద్ద ధర్నా కు దిగారు.

## రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లపై అదనపు ఎస్పీ పరిశీలన



**మహబూబ్నగర్** శుక్రవారం మహబూబ్నగర్ పట్టణంలోని ఇద్గా వక్ఫ్-ఎ-రహ్మానియా వద్ద అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం బందోబస్తు ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం 9:30 గంటలకు నిర్వహించబడనున్న ఈద్ ఉల్ ఫితర్ నమాజ్కు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా మరియు ట్రాఫిక్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి మరియు ఇతర సిబ్బందికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఇద్గా పరిసర ప్రాంతాలలో కట్టుదిట్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ నిర్వహణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## కేవలం రూ.2,03,000 కోట్లు మాత్రమే ఆదాయం

**- ఎమ్మెల్సీ దాసోజు**

**హైదరాబాద్** 2025?26 ఆర్థిక సంవత్సరంలో రూ.2,29,720 కోట్ల రెవెన్యూ సంపాదిస్తామని గత బడ్జెట్లో ఈ ప్రభుత్వం చెప్పింది. కానీ కేవలం రూ.2,03,000 కోట్లు మాత్రమే ఆదాయం వచ్చిందని ఈ బడ్జెట్లో పేర్కొన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు.
కాగ్ నివేదిక ప్రకారం జనవరి 2026 వరకు ప్రభుత్వం యొక్క రెవెన్యూ ఆదాయం కేవలం రూ.1,38,371 కోట్లు మాత్రమే. కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.2,03,000 కోట్లు సాధించాలంటే, జనవరి 2026 నుండి ఇప్పటివరకు అంటే 50 రోజుల్లో రూ.65 వేల కోట్ల రెవెన్యూ రిసెప్ట్స్ వచ్చాయా? ఇదెలా సాధ్యమని అయన ప్రశ్నించారు.

## బీకే గూడలో ఎమ్మెల్యే తలసాని పర్యటన

**సికింద్రాబాద్** ఆకలితో అలమటిస్తున్న అనేకమంది పేదల ఆకలి తీర్చడం ఎంతో గొప్ప పుణ్య కార్యమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సనత్ నగర్ లోని బికె గూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పంపిణీ, చలివేంద్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం వేసవి కాలంలో సుమారు 70 రోజుల పాటు ఎంతో రుచికరమైన భోజనాన్ని పేదలకు అందిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా తమ వయసును సైతం లెక్కచేయకుండా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యాన్ని ఆయన అభినందించారు. రాష్ట్రంలో అనేకమంది సీనియర్ సిటిజన్ లు ఉన్నప్పటికీ సనత్ నగర్ లోని సీనియర్ సిటిజన్ లు తమ సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచారని అన్నారు. కుటుంబ సభ్యులతో గడపాల్సిన సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప సంకల్పం అన్నారు. ఇక్కడ భోజనం తిని ఆకలి తీర్చుకుంటున్న పేదలు తమ జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని చెప్పారు.
**జీవితాంతం నా గుండెల్లో ఉంటారు..**తమ సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న సీనియర్ సిటిజన్ లు జీవితాంతం నా గుండెల్లో ఉంటారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వయసులో నా కంటే పెద్ద వారు మీ ఆశీస్సులు నాపై ఉండాలని కోరారు. తనను కలవడానికి వచ్చినప్పుడు శాలువాల కోసం డబ్బు వృధా చేయవద్దని అన్నారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య రీత్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## గ్యాస్ కోసం ఎదురుచూపులు

**అనకాపల్లి** అనకాపల్లి జిల్లాలో గ్యాస్ సిలిండర్ కోసం ప్రజల అవస్థలు అంతా ఇంతా కాదు . చోడవరం, రావికమతం మండలంలో గ్యాస్ కోసం ఎండలో కష్టాలు జనాలు పడుతున్నారు. సుమారు 500 మీటర్ల దూరం వరకు క్యూలైన్లో పడిగాపులు కాస్తున్నారు.

## కేతపల్లి మండలంలో మట్టి మాఫియా కార్యకలాపాలు

**- అడ్డొస్తే అంతేనంటూ బెదిరింపులు**

**నల్గొండ** నల్లగొండ జిల్లాలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. నిబంధనలను తుంగలో తొక్కి.. అనుమతులు లేకపోయినా అక్రమార్కులు భూమాత గర్భాన్ని చీల్చేస్తున్నారు.కేతపల్లి మండలం కొండకింది గూడెం గ్రామం ఇప్పుడు అక్రమ మట్టి మైనింగ్కు అడ్డాగా మారింది. జెసిబిలతో మట్టిని తవ్వుతూ, టిప్పర్లతో నకిరేకల్ ప్రాంతానికి తరలిస్తూ దళారులు కాసుల కక్కుర్తి పడుతున్నారు.

అయితే, ఈ అక్రమాలను ప్రశ్నించిన స్థానికులపై గద్దపాటి సైదులు అనే వ్యక్తి దాడులకు తెగబడుతుండటం ఇప్పుడు కలకలం రేపుతోంది. అక్రమ మైనింగ్ వద్దకు ఎవరైనా వెళ్తే చంపేస్తామంటూ బెదిరించడమే కాకుండా, నోటికొచ్చినట్లు దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెద్ద గొయ్యిలు తీసి పర్యావరణానికి ముప్పు తెస్తున్నా.. అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ మరియు పోలీస్ యంత్రాంగం స్పందించి, కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరి ఈ మట్టి దందాపై అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో చూడాలి.

## నల్గొండ పట్టణంలో అశా వర్కర్ల అందోళన

**నల్గొండ** నల్గొండ గడియారం సెంటర్ వద్ద మండు ఎండలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల నిరసన ట్రాఫిక్ జామ్ కు దారి తీసింది. స్థానిక మంత్రి కార్యాలయం ఇందిరా భవన్ ను సిఐటియు ఆశ వర్కర్ల యూనియన్ ముట్టడించింది. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. ఇందిరా భవన్ ముందు నిరసనకారులు బైఠాయించారు. ఆశా వర్కర్లకు రూ. 18,000/- ఫిక్స్ వేతనం వెంటనే అమలు చేయాలి. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి. ఆశాల అన్ని సమస్యల పరిష్కారానికి ఎన్ఎహెచ్ఎం కింద తగిన నిధులు కేటాయించాలి.. ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గించి, అదనపు భత్యాలు ఇవ్వాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలని అన్నారు.గర్భిణీలు, శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాలకు ప్రత్యేక గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసారు.
ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సలీం, దండంపల్లి సత్తయ్య జిల్లా ఉపాధ్యక్షుడు, లకపాక రాజు,పింజర్ల సైదులు, ఆశా కార్యకర్త జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, వెంకటమ్మ, సునీత, సిఐటియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## అకాల వర్షాలతో దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించిన కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాల్లో విస్తృతంగా పండ్ల తోటలు సాగు చేయబడుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో అరటి పంట ప్రధానంగా సాగు అవుతోంది. నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రైతులకు చేతికి వచ్చిన అరటి పంట తీవ్రంగా దెబ్బతిన్నది.ఈ నేపథ్యంలో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం కాశినాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామాన్ని సందర్శించి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి. బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు..ఇటుకలపాడు సహా సమీప గ్రామాల్లో కూడా పంట నష్టం జరిగినట్లు స్థానికులు తెలియజేయగా, ఆ విషయాన్ని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ గమనించారు. ఈ మూడు మండలాల్లో సుమారు 3 వేల ఎకరాల్లో అరటి సాగు జరుగుతుందని, ఇది రైతుల ప్రధాన ఆదాయ వనరుగా ఉందని తెలిపారు.ఈ ప్రాంతంలో శీతల గిడ్డంగులు ఏర్పాటు చేస్తే రైతులకు మరింత ఉపయోగంగా ఉంటుందని దాని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవినేని వెంకటసుబ్బారెడ్డి, మురుగు సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, గజ్జల గోపిరెడ్డి, బూసి రామ సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, అంకాల రెడ్డి, శ్రీనివాసులు నందమూరి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సూర్య నారాయణ రెడ్డి, దుర్గారావు, విజయ భాస్కర్ రెడ్డి, బాలయ్య రామకృష్ణయ్య, రామకృష్ణయ్య, అడవి రాముడు కృష్ణ, కృష్ణ, వెంకటేష్, నాగ సుబ్బారెడ్డి, రాము, మంత్రి రెడ్డి తదితరులు.అలాగే బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్,అరవ శ్రీనివాసులురెడ్డి,చెంద్రాయుడు, చిన్న వెంకట సుబ్బయ్య,బాదిరెడ్డి వీరా రెడ్డి, ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య,అశోక్ కుమార్ రాజు,ప్రహ్లాద్ రెడ్డి,పామూరి బాలి రెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి,మాచుపల్లి కృష్ణారెడ్డి,సిమెంట్ వెంకట సుబ్బారెడ్డి,బిజీవేముల చంద్ర శేఖర్ రెడ్డి,గురుప్రసాద్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండ,శ్రీనివాసులు,కోటపాటి పెంచలయ్య, అందూరు వెంకట సుబ్బా రెడ్డి, పురుగూటి నాగ సుబ్బారెడ్డి, మంత్రి రెడ్డి సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి ఇటుకలపాడు రామచంద్రయ్య, నల్లమల్ల చంద్రశేఖర్ రెడ్డి,వడమాను శ్రీనివాసులు రెడ్డి, వడ్డమను శ్రీనివాసులురెడ్డి, శ్రీరాములు, జక్కుల పవన్,తదితర తెలుగుదేశం పార్టీ సావిశెట్టిపల్లి, ఇటుకుల పాడు, ఆకుల నారాయణపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ చలో జువ్వలదిన్నెను అడ్డుకున్న పోలీసులు

**కావలి** జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రైవేట్ పరం కాకుండా వైసీపీ నేతలు నిరసనలు చెపట్టారు. కావలి నుంచి భారీ ర్యాలీగా బయల్దేరిన వైసీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జువ్వలదిన్నె సమీపంలో వైసీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల తీరుకు నిరసనగా వైసీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు.

## కొత్తగా 2 లక్షల మందికి చేయూత పెన్షన్లు

**హైదరాబాద్,** తెలంగాణ బడ్జెట్ 2026-27లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 2 లక్షల మందికి 'చేయూత' పింఛన్లను మంజూరు చేసింది. అసెంబ్లీ వేదికగా డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేసి, ఈ ఏడాది నుంచే పింఛన్ల పంపిణీకి నిధులు కేటాయించినట్లు భట్టి తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా చాలా ఏళ్లుగా పెన్షన్ల కోసం నిరీక్షిస్తున్న అర్హులైన నిరుపేదలకు సామాజిక భద్రత లభించనుంది.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, అభాగ్యులకు తీపి కబురు అందించింది. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ ప్రసంగంలో భాగంగా డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మరో 2 లక్షల మందికి 'చేయూత' పింఛన్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. గత కొంతకాలంగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఈ నిర్ణయంతో ఊరట లభించినట్లయింది.సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క వెల్లడించారు. బడ్జెట్‌లో అంకెలకు పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో సామాన్యుడికి లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా నిధుల కేటాయింపులు జరిగాయని వివరించారు. ఈ కొత్త పింఛన్ల పంపిణీకి ఎటువంటి ఆటంకాలు కలగకుండా బడ్జెట్‌లో భారీగా నిధులను కేటాయించామన్నారు. ఇప్పటికే పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అధికారులు గ్రామ, వార్డు స్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ఈ సామాజిక భద్రతా పింఛన్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుపేదల కళ్లలో ఆనందం చూడాలని తపిస్తోందని.. ఈ అదనపు పింఛన్ల మంజూరుతో లక్షలాది కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతాయని తామ ఆశిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ.. అర్హులందరికీ న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పింఛన్ లబ్ధిదారులకు తోడుగా.. కొత్తగా 2 లక్షల మందికి ఫించన్లు ఇస్తామన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర చేతివృత్తుల వారు ఈ 'చేయూత' పథకం ద్వారా ఆర్థిక భరోసా పొందనున్నట్లు చెప్పారు.ఈ ఏడాది మె?త్తం రూ.3,24,234 లక్షల కోట్లతో తెలంగాణ వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,34,406 లక్షల కోట్లు కాగా.. మూలదన వ్యయం రూ. 47, 267 వేల కోట్లుగా వెల్లడించారు.. కీలక శాఖలకు ప్రాధాన్యం ఇస్తూ అధికంగా నిధులను కేటాయించారు.

## 100 శాతం సబ్సిడితో సోలార్ పంపుసెట్లు

**హైదరాబాద్,** తెలంగాణలోని గిరిజన రైతుల జీవితాల్లో వెలుగులు నింపేలా, అటవీ బిడ్డల ఆర్థిక స్వావలంబన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో విప్లవాత్మక ప్రకటనలు చేసింది. ఈ ఏడాది మెత్తం రూ.3,24,234 లక్షల కోట్లతో శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గిరిజన రైతుల సంక్షేమం కోసం కీలక ప్రకటన చేశారు. 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. మారుమూల ప్రాంతాల్లోని గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారుఈ పథకం ద్వారా సుమారు 2.10 లక్షల మంది గిరిజన రైతులకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. ముఖ్యంగా 6 లక్షల ఎకరాల పోడు భూముల్లో అటవీ ఉత్పత్తులకు సంబంధించిన తోటల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహించనుందని చెప్పారు ఇందుకోసం 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపు సెట్లను గిరిజన రైతులకు అందజేయనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ సౌకర్యం లేని అటవీ ప్రాంతాల్లో సౌరశక్తి ద్వారా సాగునీటిని అందించి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రారంభించామని.. అక్కడ వచ్చిన ఫలితాలను అధ్యయనం చేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు.ఇక అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అటు వ్యవసాయం, ఇటు సాగునీటి రంగాలకు బడ్జెట్‌లో భారీగా నిధులను ప్రభుత్వం కేటాయించింది. సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు మరో రూ.22,600 కోట్లను కేటాయించారు. అలాగే, వ్యవసాయ రంగానికి మొత్తం రూ.23,179 కోట్లను కేటాయించారు. రైతు భరోసా పథకం కోసం రూ.18,000 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ ఇచ్చేందుకు రూ.3,500 కోట్లు కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ కేటాయింపులతో అటు గిరిజన ప్రాంతాల్లోని పోడు రైతులకు, సాధారణ రైతులందరికీ మేలు చేకూరనుంది. గిరిజన ఆవాసాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, సాగునీరు, ఆర్థిక భరోసా కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. పర్యావరణహితమైన సోలార్ టెక్నాలజీని సాగుకు అనుసంధానం చేయడం ద్వారా తెలంగాణ వ్యవసాయ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలు కానుంది.

## సీట్లకు పరిమితయినా బుద్ధి రాలేదు

**తిరుపతి** రోజా మాట్లాడిన పదజాలం రాష్ట్రవ్యాప్తంగా అసహ్యించుకుంటుంది. 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి గాడు అని మాతో అనిపించాలని చూస్తున్నారు. తిరుమలలో బీరు బాటిల్ పెట్టి అపచారం చేసినట్లు సృష్టిస్తున్నారు. ఏమి చేయడానికైనా సిద్ధపడుతున్నారు. జగన్ తాను క్రిస్టియన్ కాదని హిందువునిగా చెప్పుకుంటున్నాడని అయనఅన్నారు.దేశంలోని అందరి క్రిస్టియన్లను కూడా ఆయన అవమానిస్తున్నాడు. ఉగాది వస్తే గుడికి వెళ్ళాలి సెట్టింగ్ చేసుకుంటున్నారు క్రిస్టియానిటీ ఆచరించడం తప్పుకాదు తిరుమలకు వెళ్తే డిక్లరేషన్ ఇవ్వటం ఏమి పాపం మీకు. మొత్తం మసి చూసి మారేడు కాయ చేద్దాం ప్రజలను తప్పుదోవ పట్టిద్దాం అనే దారుణం తప్పితే ఏమీ లేదు. జగన్మోహన్ రెడ్డి ఇప్పించడానికి తిట్టించటానికి ఇలా చేస్తున్నారు పెద్దరికం చేస్తుంటాడు ఇదేనా పెద్దరికం. చేసేటివన్నీ పనికిమాలిన పనులు చెప్పేటువన్నీ నీతి సూత్రాలు. మీరు చేసిన ఆగడాలు దృష్టిలో ఉంచుకొని మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు పక్కన పెట్టారు. హిందువులు క్రైస్తవులు ఇద్దరు కూడా మిమ్మల్ని హర్షించరుని అన్నారు.

## కన్న బిడ్డలకు డీఎన్ఏ పరీక్షలు

**- అంగీకరించామన్న కోర్టు**

**విజయనగరం** తన భార్యకు ఉన్న వివాహేతర సంబంధాన్ని నిరూపించేందుకు, కన్న బిడ్డలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని కోరుతూ విజయనగరంకు చెందిన ఓ వ్యక్తి వేసిన పిటిషన్‌ను ఏపీ హైకోర్టు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. వ్యక్తిగత స్వార్థం కోసం పిల్లల హక్కులను పణంగా పెట్టడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ధర్మాసనం తేల్చి చెప్పింది. విజయనగరం జిల్లాకు చెందిన పిటిషనర్, తన భార్య ప్రవర్తనపై అనుమానంతో కోర్టును ఆశ్రయించారు. ఆమెకు వివాహేతర సంబంధం ఉందని, ఆ విషయాన్ని శాస్త్రీయంగా నిరూపించడానికి తన పిల్లలకు డీఎన్ఏ పరీక్షలు చేయించాలని కోరారు. తద్వారా ఆ పిల్లలు తనకు పుట్టలేదని నిరూపించి, భార్యపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్లాన్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు... భర్త చేసిన విన్నపం వెనుక ఉన్న ప్రమాదకరమైన కోణాన్ని ఎత్తిచూపారు.ఈ కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. "భార్యపై ఆరోపణలను నిరూపించడానికి చిన్నపిల్లలను పావులుగా ఉపయోగించడం అత్యంత విచారకరం. ఇది వారి మానసిక స్థితిని, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుంది" అని జడ్జి అన్నారు. భార్యకు అక్రమ సంబంధం ఉందని నిరూపించడానికి ఇతర మార్గాలు, సాక్ష్యాలు వెతకాలి తప్ప... పిల్లల పుట్టుకను ప్రశ్నిస్తూ డీఎన్ఏ పరీక్షలు కోరడం సరికాదని చెప్పారు. ఒక వ్యక్తి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం పిల్లల హక్కులను, వారి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడాన్ని అనుమతించబోమని హైకోర్టు స్పష్టం చేసింది.భార్యపై అనుమ 61నంతో కోర్టు సమయాన్ని వృథా చేస్తూ, పిల్లల భవిష్యత్తుకు భంగం కలిగించేలా పిటిషన్ దాఖలు చేసినందుకు సదరు వ్యక్తికి హైకోర్టు రూ. 3 వేల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని విజయనగరం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు చెల్లించాలని ఆదేశించింది. ఈ తీర్పు ద్వారా కుటుంబ వివాదాల్లో పిల్లల ప్రయోజనాలే అత్యున్నతమని హైకోర్టు మరోసారి స్పష్టం చేసినట్లయింది.

## పవన్ కల్యాణ్‌తో బాలినేని భేటీ

**మార్చి 20** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనాని పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. తాడేపల్లిలోని జనసేన కార్యాలయంలో దాదాపు గంటన్నర పాటు వీరి సమావేశం జరిగింది. తన కుమారుడితో కలిసి పవన్ ను బాలినేని కలిశారు. సమావేశం ముగిసిన తర్వాత... మరో నాలుగు రోజుల్లో మరోసారి కలుద్దామంటూ బాలినేనికి పవన్ చెప్పారు. మరోవైపు, బాలినేని వైసీపీలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. మూడు రోజుల క్రితం ఒంగోలు వైసీపీ నేతలతో జరిగిన సమావేశంలో బాలినేని పేరును జగన్ ప్రస్తావించడం గమనార్హం. ఈ క్రమంలో బాలినేని నిన్న ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. 'పవన్ కల్యాణ్ కేవలం నాయకుడు మాత్రమే కాదు. నమ్మకం, ఆదరణ, ఆశ్రయం' అంటూ ఆయన పవన్ ను ఆకాశానికెత్తేశారు. తన కుమారుడు ప్రణీత్ రెడ్డితో కలిసి పవన్ తో దిగిన ఫొటోను షేర్ చేశారు. అయితే, ఆ తర్వాత ఆ ట్వీట్ ను ఆయన డిలీట్ చేశారు. బాలినేని ట్వీట్ ను తొలగించడం వెనుక కారణమేంటనే విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## 23న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ రథోత్సవ వేడుకలు

**తుగ్గలి:** తుగ్గలి మండల పరిధిలోని గల ఎద్దుల దొడ్డి గ్రామం నందు వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ రథోత్సవ వేడుకలు 23వ తేదీ, సోమవారం రోజున నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు,నిర్వాహకులు తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సోమవారం రోజున ఉదయం వేకువ జామున వేద పండితుల ఆధ్వర్యంలో వినాయక పూజను నిర్వహించి,అనంతరం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి కళ్యాణ స్నానాలు నిర్వహించి పంచభూతాల సాక్షిగా అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.అనంతరం సాయంత్రం 5 గంటలకు వీరభద్ర స్వామి భక్తులు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి రథోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణం, రథోత్సవం సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు,నీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ రాముల విజయ్ తెలియజేశారు.

## భద్రాచలంలో తీవ్ర విషాదం..

### దర్శనార్థం వచ్చిన ఐదుగురు యువకులు గల్లంతు



**భద్రాచలం,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో తీవ్ర విషాదం నెలకొంది. శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనార్థం వచ్చిన ఐదుగురు యువకులు భద్రాచలంలో ఉంటున్న వారిద్దరి స్నేహితులతో కలిసి ఏడుగురు విద్యార్థులు గోదావరి నదిలో స్నానానికి దిగగా అందులో ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. ఈ సంఘటన భద్రాచలం శివారులోని వేలేరు ప్రాంతంలో చోటుచేసుకుంది. బయటపడ్డ విద్యార్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి రామయ్యను దర్శించుకోవడానికి ఐదుగురు యువకులు భద్రాచలం వచ్చారు. అనంతరం పట్టణ శివారులోని వేలేరు ప్రాంతంలో ఉన్న గోదావరి నదిలో స్నానాలు చేయడానికి దిగారు. నది ప్రవాహం లోతుగా ఉండటంతో ఒక్కసారిగా ఐదుగురు యువకులు నీటిలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారి వివరాలు సతీశ్, నవదీప్, తేజజ్ఞ, అభిరామ్, శ్రీకర్ గా గుర్తించారు. వీరితో పాటు ఉన్న మిగతా ఇద్దరు యువకులు సురక్షితంగా బయటపడి సమాచారాన్ని అందించారు.

## ఎంటీ పూల్లో హైడ్రాలిక్ లిఫ్ట్ షెడ్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ



**మహబూబ్నగర్** జిల్లా మోటార్ ట్రాన్స్పోర్ట్ (ఓ) పూల్ లో హైడ్రాలిక్ లిఫ్ట్ (లాంచ్) స్థాపన కోసం షెడ్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డి. జానకి, నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో వాహనాల నిర్వహణ అత్యంత కీలకమని తెలిపారు. హైడ్రాలిక్ లిఫ్ట్ (లాంచ్) ఏర్పాటు ద్వారా వాహనాలకు ఆయిల్ మార్పిడి, వాషింగ్ మరియు మరమ్మత్తులు సులభంగా, వేగంగా చేయుటకు వీలవుతుందని చెప్పారు. దీని వల్ల వాహనాల నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, ఫీల్డ్ డ్యూటీలకు వాహనాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చేయవచ్చని వివరించారు. అలాగే, పోలీస్ శాఖలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా సేవలను మరింత మెరుగుపరచడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సిబ్బంది అందరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ శాఖ ప్రతిష్టను నిలబెట్టాలని సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కంటెంట్ చూసి ఆశ్చర్యపోతున్నారు



'మొదటి షో నుంచే అన్ని ప్రాంతాల నుంచి పాజిటివ్ టాక్ రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో ఇంత కంటెంట్ ఉంటుందని తాము ఊహించలేదంటూ చూసినవారిలో చాలామంది ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ని తీస్తున్నాననీ, వింటేజ్ పవర్‌స్టార్‌ని చూపించబోతున్నానని ముందునుంచీ చెబుతూ వచ్చాను. చెప్పింది చేసి చూపించాననే ఆత్మసంతృప్తితో ప్రస్తుతం నా హృదయం నిండిపోయింది. ఇప్పటివరకూ చూపించని కొన్ని అంశాలను ఈ మాస్ ఎంటైర్టైనర్‌లో చూపించాం. ఇందులోని ప్రతి పాత్రా ఆడియన్‌కి కనెక్టయింది. సాంకేతికంగా అందరూ ప్రాణం పెట్టారు. 'తొలిప్రేమ' పాట సెకండాఫ్‌లో పెట్టడం ఆడియన్స్‌ని బాగా నచ్చింది. ఇది మా టీమ్ సమిష్టి విజయం' అంటూ ఆనందం వ్యక్తం చేశారు దర్శకుడు హరీశ్‌శంకర్. ఆయన దర్శకత్వంలో పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. మైత్రీమూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మించిన ఈ చిత్రం గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా సక్సెస్ ప్రెస్‌మీట్‌లో హరీశ్‌శంకర్ మాట్లాడారు. ఆట ఆటకీ వసూళ్లు పెరుగుతున్నాయని, ఇది పవర్‌స్టార్ వన్ మ్యాన్ షో అనీ, కచ్చితంగా భారీ వసూళ్లు ఖాయమని నిర్మాతలు నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా కళాదర్శకుడు ఆనంద్‌సాయి, గీత రచయిత చంద్రబోస్ తదితరులు మాట్లాడారు

# అది బ్రేకింగ్ న్యూస్ కాదు!

అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ఓ వ్యాపారవేత్తతో పెళ్లిపీటలెక్కబోతున్నదని గత కొన్ని రోజులుగా సోషల్‌మీడియాలో వార్తలొస్తున్నాయి. తాజాగా వీటిని ఆమె వ్యక్తిగత టీమ్ ఖండించింది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఒకరి వ్యక్తిగత జీవితం గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించింది. 'అనుష్క శెట్టి వయసుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వార్తల్ని ప్రచారం చేస్తున్నారు. మరి హీరోల వయసు విషయంలో మీలో ఆ ఉత్సాహం ఎందుకు కనిపించడం లేదు?' అని ప్రశ్నించింది. 'తన వ్యక్తిగత జీవితం విషయంలో అనుష్క గోప్యతను పాటిస్తుంది. పెళ్లి అనేది వ్యక్తిగత విషయం. అది బ్రేకింగ్ న్యూస్ ఎంత మాత్రం కాదు. వార్తల్ని ప్రచురించే ముందు నిజానిజాలేమిటో తెలుసుకోం డి' అంటూ అనుష్క టీమ్ పేర్కొన్నది.



# పిడికిలి బిగించిన శివరాజ్‌కుమార్..

## 'గుమ్మడి నర్సయ్య' ఉగాది స్పెషల్ లుక్ వైరల్


పేద ప్రజల గురించి ఆలోచించే రాజకీయ వేత్తగా, ప్రజా నాయకుడిగా ఎంతో ప్రజాదరణ పొందిన నాయకుడు గుమ్మడి నర్సయ్య. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచే ఆయన బయోపిక్ సిల్వర్ స్క్రీన్‌పై సందడి చేసేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి గుమ్మడి నర్సయ్య టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. కన్నడ స్టార్ యాక్టర్ శివరాజ్‌కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. పరమేశ్ హివ్‌రాలే డైరెక్ట్ చేస్తున్నాడు. తాజాగా మేకర్స్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో శివన్న ఎర్ర జెండాల మధ్య పిడికిలి బిగించి కనిపిస్తున్నాడు. దృఢ సంకల్పం, మండుతున్న కళ్లు, దశాబ్దాల ప్రజల పోరాటాలను ప్రతిధ్వనించే ఎర్ర జెండాల సముద్రం అంటూ షేర్ చేసిన నయా లుక్ సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తుంది. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్‌లో శివన్నతెలుగు రంగు చొక్కా, ధోతిలో భుజాన ఎర్ర కండువా వేసుకుని సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తుండటం చూడొచ్చు. సైకిల్ హ్యాండిల్‌కు సీపీఐఎంఎల్ జెండాను గమనించవచ్చు. అసెంబ్లీ ముందు నుంచి మిగిలిప ప్రజాప్రతినిధులంతా బుగ్గ కార్లలో వస్తుంటే.. గుమ్మడి నర్సయ్య మాత్రం సాదాసీదాగా సామాన్య వ్యక్తిలా సైకిల్‌తో వెళ్తుంటాడు.గుమ్మడి నర్సయ్య పేరునే టైటిల్‌గా ఫిక్స్ చేసి మొదటి ప్రయత్నంలోనే అందరి ఫోకస్ తనవైపునకు తిప్పుకుంటున్నాడు డైరెక్టర్. ఈ చిత్రాన్ని ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్



బ్యానర్‌పై ఎన్ సురేశ్ రెడ్డి నిర్మిస్తుండగా.. సురేశ్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నాడు. చిరు గొడవలు, లావణ్య విత్ లవ్ బాయ్స్ సినిమాల్లో నటించిన పరమేశ్ హివ్‌రాలే ఈ మూవీతో డైరెక్టర్‌గా మారుతుండటంతో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.

## సామాజిక సందేశంతో

# 'కరుప్పు'



సూర్య ద్విపాత్రాభినయంలో నటిస్తున్న చిత్రం 'కరుప్పు'. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్నది. మే 14న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కోర్ట్ రూమ్ డ్రామాలో సూర్య లాయర్ పాత్రలో కనిపించనున్నారు. సూపర్‌నేచురల్ ఎలిమెంట్స్ కలబోతగా సాగే యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిదని, కథలోని సామాజిక సందేశం ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. త్రిష, ఇంద్రన్, నట్టి, స్వాసిక తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సాయి అభ్యంకర్, నిర్మాతలు: ప్రకాష్‌బాబు, ఎస్.ఆర్.ప్రభు, రచన-దర్శకత్వం: ఆర్జే బాలాజీ.

## 11 ఏళ్ల తర్వాత వెండితెరపైకి

# 'ప్రేమదేశం' హీరో..

### - ఆకట్టుకుంటున్న 'హ్యాపీ రాజ్' ట్రైలర్




90వ దశకంలో తన స్టైల్ మరియు నవ్వుతో కుర్రకారును ఉర్రూతలూగించిన లవర్ బాయ్ అబ్బాస్ మళ్లీ కెమెరా ముందుకు వచ్చాడు. సుమారు 11 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆయన వెండితెరపై కనిపించబోతున్నారు.

జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటిస్తున్న 'హ్యాపీ రాజ్' (ఝుజూజూం ఝుయి) చిత్రంతో ఆయన తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తున్నారు. తాజాగా విడుదలైన ఈ చిత్ర తెలుగు ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో అబ్బాస్ పాత్ర చాలా కీలకంగా ఉండబోతోంది. హీరోయిన్‌గా తెలుగు నటి శ్రీ గౌరీ ప్రియ నటిస్తుండగా.. ఆమె తండ్రిగా, అమెరికాలో నివసించే 'రాజీవ్' అనే ఎన్నారై పాత్రలో అబ్బాస్ కనిపించబోతున్నాడు. ట్రైలర్‌లో ఆయన లుక్ చూస్తుంటే, ఒకప్పటి 'మిన్నలే' (తెలుగులో 'చెలి') సినిమాలోని అబ్బాస్‌ను గుర్తుకు తెచ్చేలా స్టైలిష్‌గా ఉండటం విశేషం. రాజా ఎలాంచెజియన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ఇదొక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ మరియు రొమాంటిక్ కామెడీగా రాబోతుంది. పెళ్లి పీటల వరకు వెళ్లాలనుకునే ఒక జంటకు, వారి కుటుంబాల మధ్య ఎదురయ్యే సరదా సంఘటనలు, ఎమోషన్స్‌తో ఈ సినిమా రూపొందింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేస్తోంది.

## క్రికెట్, క్రైమ్, పాతబస్తీ.. ఇంట్రెస్టింగ్‌గా సుధీర్ బాబు 'గల్లీ' ఫస్ట్ లుక్




టాలెంటెడ్ హీరో సుధీర్ బాబు డిజిటల్ ఎంట్రీ ఇస్తూ నటిస్తున్న సరికొత్త వెబ్ సిరీస్ 'గల్లీ' అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా రాబోతున్న ఈ సిరీస్‌ను ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తుండగా 'బాహుబలి' వంటి భారీ చిత్రాలను నిర్మించిన ఆర్కా మీడియా వర్క్స్ నిర్మిస్తోంది. హైదరాబాద్‌లోని పాతబస్తీ గల్లీల నేపథ్యంలో ఒక 'మోడరన్-డే వెస్ట్రన్' డ్రామాగా ఈ కథను రూపొందించారు. ఒక హై-స్టేక్స్ గల్లీ క్రికెట్ మ్యాచ్ జరగడానికి ముందు రోజు రాత్రి చోటుచేసుకునే ఉత్కంఠభరిత పరిణామాలు, నేరస్థులు, పోలీసులు మరియు ఆటగాళ్ల మధ్య సాగే దోబూచులాట ఈ సిరీస్‌కు ప్రధాన ఆకర్షణ. ఇందులో సుధీర్ బాబు మునుపెన్నడూ చూడని విధంగా చాలా రఫ్ అండ్ మాస్ లుక్‌లో కనిపించబోతున్నారు. ఆయనతో పాటు సీనియర్ నటుడు జె.డి. చక్రవర్తి, హన్సిక మోట్వానీ, శ్రద్ధా శ్రీనాథ్, ఆదర్శ్ బాలకృష్ణ వంటి భారీ తారాగణం ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. క్రికెట్ వెనుక ఉన్న గ్యాంగ్‌స్టర్ డ్రామాను ప్రవీణ్ సత్తారు తనదైన శైలిలో ఆవిష్కరిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతుంది.

# ఆది సాయికుమార్ కోలీవుడ్ ఎంట్రీ..

### - 'ఈగో రాజా' ఉగాది స్పెషల్ లుక్



శంబాల సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు టాలీవుడ్ యంగ్ యాక్టర్ ఆది సాయికుమార్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన ఆదిసాయికుమార్ గురు శరవణన్ డైరెక్షన్‌లో ఓ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈగో రాజా (జుస్త్రశీ ఝయ్యి)టైటిల్‌తో వస్తోన్న ఈ మూవీని ఎస్‌జీఎస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జీ సురేశ్ నిర్మిస్తున్నారు. ఆది సాయికుమార్ తమిళ్ డెబ్యూ సినిమాగా వస్తోన్న ఈగో రాజా తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ కొత్త లుక్ విడుదల చేశారు. ఆదిసాయికుమార్ చుట్టూ రౌడీలు, ఒంటిపై గాయాలు, రక్తపు మరకలు చూస్తుంటే హై ఓల్టేజీ యాక్షన్ సీక్వెన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలుస్తోంది. ఆది నిప్పు రాజేసేలా యాక్షన్ అవతార్‌లో ఇప్పటివరకు లేని విధంగా సిగరెట్ కాలుస్తూ అగ్రెసివ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఆదిలో ఇదివరకెన్నడూ చూడని డైమెన్షన్‌ను చూడబోతున్నారని తాజా లుక్‌తో హింట్ ఇచ్చేస్తున్నారు మేకర్స్. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ కేఎస్ రవికుమార్ దగ్గర పనిచేసిన గురు శరవణన్ డైరెక్షన్‌లో వస్తున్న సినిమా కావడం, బైలింగ్యువల్ ప్రాజెక్టు అవడంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఈ చిత్రాన్ని గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు. హై ఆక్టేన్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి రాబోయే రోజుల్లో మరిన్ని అప్‌డేట్ అందిస్తామని మేకర్స్ చెబుతున్నారు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154